జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | సోమవారం 22 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



# నేటి నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం

### జీఎస్టీ సంస్కరణలు 'నాగరిక దేవో భవ'ను ప్రతిబింబిస్తాయి
### జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు
### జీఎస్టీ సంస్కరణలతో దేశాభివృద్ధి వేగవంతం

- ఈ మార్పులు రాష్ట్రాల అభివృద్ధికి దోహదం చేస్తాయి
- "పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా జీఎస్టీ
- పేద, మధ్య తరగతి ప్రజలకు ఇది వారికి డబుల్ బొనాంజా.
- ఇప్పటికే రూ.12లక్షల వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం
- జీఎస్టీ సవరణలతో ఇప్పటివరకు 12శాతం పరిధిలో ఉన్న 99శాతం వస్తువులు 5శాతం పరిధిలోకి

## సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు



- తిప్పికొట్టిన భారత్
- ఆపరేషన్ సింధూర్ తర్వాత నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపులకు పాల్పడటం ఇదే తొలిసారి.



## ఆర్డీటీ సేవలు కొనసాగించే బాధ్యత మాది


- ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కోసం కేంద్రంతో మాట్లాడుతున్నాం
- ఆర్డీటీ సేవలకు ఎలాంటి అవాంతరాలు కల్గకుండా తమ వంతు సహకారం అందిస్తాం
- తాత్కాలికంగా ఇబ్బందులకు శాశ్వతంగా పరిష్కరించి ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటాం'
- ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌కు మంత్రి లోకేష్ హామీ

**అమరావతి**

దేశంలో అత్యంత వెనుకబడ్డ అనంతపురం జిల్లాలో గత 55 సంవత్సరాలు పైగా విద్య వైద్య క్రీడారంగం వికలాంగుల సేవలో పనిచేస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవలకు ఎలాంటి అవాంతరాలు కల్గకుండా తమ వంతు సహకారం అందిస్తామని - మిగతా3లో

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు భారీ ఊరట

- నేటి అర్ధరాత్రి నుండి అమల్లోకి కొత్త జీఎస్టీ విధానం
- జీవోలతో కూడిన బుక్‌లెట్‌ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- జీఎస్టీ 2.0 అనేది కేవలం పన్ను సంస్కరణ కాదు.. ఇది ప్రజలే ముందు అనే విధానం
- ఇది ఖర్చులను తగ్గిస్తుంది
- పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో వాణిజ్య పన్నుల శాఖ మొదటిసారిగా జీవోలను తెలుగులో విడుదల
- దీనివల్ల సామాన్య ప్రజలు ఇప్పుడు పన్నులకు సంబంధించిన జీవోలను తమ మాతభాష తెలుగులో సులభంగా చదువుకోగలుగుతారు



**అమరావతి**

జీఎస్టీ 2.0 కు సంబంధించి తెలుగులో విడుదల చేసిన అన్ని జీవోల బుక్‌లెట్ ను ఆదివారం ఉండవల్లి తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం అధికారులతో రాష్ట్ర పన్నుల విధానం పై సమీక్షించారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో వాణిజ్య పన్నుల శాఖ మొదటిసారిగా జీవోలను తెలుగులో విడుదల చేయడం ప్రారంభించింది. దీనివల్ల సామాన్య ప్రజలు ఇప్పుడు పన్నులకు సంబంధించిన జీవోలను తమ మాతభాష తెలుగులో సులభంగా చదువుకోగలుగుతారు. ఏదైనా విషయాన్ని మాతభాషలో చదివినప్పుడు అది సులభంగా హదయానికి చేరుతుందని చెప్పడం తెలిసిందే. వాణిజ్య పన్నుల శాఖ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయాన్ని ఇరు తెలుగు రాష్ట్రాల్లోని - మిగతా3లో



## మన టాలెంట్ చూసి భయపడుతున్నట్లున్నారు

- 'మన దేశంలోని యువత ప్రతిభకు అమెరికా భయపడినట్లుంది'
- టాలెంట్ పరంగా చూస్తే మనవాళ్లు మేటి
- దాన్ని చూసే అమెరికా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును అమాంతం పెంచేసిందంటూ నవ్వుతూ సెటైర్లు
- పలు దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ఎదురుచూస్తున్నాయి
- భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచకోవడానికి చాలా దేశాలు ముందు వరుసలో ఉన్నాయి
- కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం

- శ్రీలంక మహిళపై ఈడీ దర్యాప్తు
- భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు
- నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది.



## కొత్త వారికే వీసా వార్షిక రుసుము

- 'హెచ్1బీ' వీసా ఫీజు పెంపుపై వైట్ హౌస్ కీలక ప్రకటన
- నేటి నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాలి
- ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే
- ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదు

## బాబు వల్లే పోలవరం ధ్వంసం.. ఫైల్ ఓపెన్ చేసిందెవరు?

- కుప్పానికి నీళ్లు ఇచ్చానంటూ చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు.
- 'పోలవరంపై చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే
- కాఫర్ డ్యామ్ పూర్తి కాకుండా డయాఫ్రమ్ వాల్ ఎలా కట్టారు?
- కుప్పానికి నీళ్లు ఇచ్చానంటూ చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు
- మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

**హైదరాబాద్**

పోలవరం ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించారు. పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం కావడానికి ప్రధాన కారకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. కుప్పానికి నీళ్లు ఇచ్చానంటూ చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను చంద్రబాబు ధ్వంసం చేశారని ఘాటు విమర్శలు చేశారు. మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'పోలవరంపై చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే. కాఫర్ డ్యామ్ - మిగతా3లో



## కొచ్చి వాటర్ మెట్రో సరికొత్త రికార్డు



- 50 లక్షల ప్రయాణికులకు చేరిక
- వాటర్ మెట్రో ప్రారంభించిన 29 నెలల్లోనే 50 లక్షల ప్రయాణికులను గమ్య స్థానాలకు తీసుకెళ్లింది
- ఈ 50 లక్షల మెలురాయి ప్రయాణికునిగా ఆస్ట్రేలియాకు చెందిన నైనా నిలిచారు

## వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేసినా.. నష్టమేమీ లేదు

- అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అనాలని అందరికీ కల ఉంటుంది.
- మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుణ్యమా.. అని ఆ కల నెరవేరకుండా.. వైసీపీ ఎమ్మెల్యేలను దురదృష్టం వెంటాడుతుంది
- అసెంబ్లీకి వెళ్ళే అవకాశం ఎమ్మెల్యేలకు జగన్ ఇవ్వకపోవడం దురదృష్టకరం
- ప్రజా సమస్యలు చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక
- హెూమ్ మినిస్టర్ అనిత



**ప్రకాశం**

అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అనాలని అందరికీ కల ఉంటుంది. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుణ్యమా.. అని ఆ కల నెరవేరకుండా.. వైసీపీ ఎమ్మెల్యేలను దురదృష్టం వెంటాడుతుందని హెూమ్ మినిస్టర్ అనిత ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి వెళ్ళే అవకాశం ఎమ్మెల్యేలకు జగన్ ఇవ్వకపోవడం దురదృష్టమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదికని సూచించారు. జగన్‌కి ప్రతిపక్ష హెూదా స్పీకర్ ఇచ్చేది కాదని గుర్తు - మిగతా3లో

# నేటి నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం

**న్యూఢిల్లీ:** "నాగరిక్ దేవోభవ..నినాదంతో ముందుకెళ్తున్నాం. రోజువారీ జీవితంలో మనం అనేక విదేశీ వస్తువులు వాడుతున్నాం. వీటి వాడకం తగ్గించాలి. భారత్‌లో తయారైన వస్తువులే మనం వాడాలి. దేశ ప్రజలంతా స్వదేశీ మంత్రం పాటించాల్సిన అవసరం ఉంది. ప్రతి పౌరుడు స్వదేశీ ప్రతిజ్ఞ తీసుకోవాలి" అని దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీలో మార్పులు అమల్లోకి రానున్న నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన.. దేవీ నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కాబోతోందని, కొత్త చరిత్ర మొదలవుతోందని పేర్కొన్నారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయని, ఇవి అన్ని రంగాలకు ఎంతో ప్రయోజనకరమన్నారు.

నేటి నుంచి కొత్త జీఎస్టీ శ్లాబులు అమల్లోకి రానున్న విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజల ఆదాయం మిగులుతుందన్నారు ప్రధాని మోదీ. జీఎస్టీ 2.0పై ఆదివారం ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఆదాయం మిగులుతుంది. జీఎస్టీ సంస్కరణలతో దేశంలో అందరికి మేలు జరుగుతోంది. జీఎస్టీ సంస్కరణలో భారత వృద్ధి రేటు మరింత పెరుగుతోంది. 2017లో జీఎస్టీ అధ్యాయం మొదలైంది. అంతకుముందు ఎన్నోరకాల పన్నులు ఉండేవి. దేశంలోని అన్ని వర్గాలతోనూ చర్చించి ఈ సంస్కరణలు తెచ్చాం. రేపటి నుంచి కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. తాజా మార్పులతో వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పెట్టుబడుల ప్రవాహం



పెరుగుతుంది. ప్రజల పొదుపు పెరుగుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**డబుల్ బొనాంజా..**

"పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా జీఎస్టీ ఉంటుంది. ఇది వారికి డబుల్ బొనాంజా. ఇప్పటికే రూ.12లక్షల వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం. జీఎస్టీ సవరణలతో ఇప్పటివరకు 12శాతం పరిధిలో ఉన్న 99శాతం వస్తువులు 5శాతం పరిధిలోకి వచ్చాయి. రేపటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఆరోగ్య బీమా, ఔషధాల ధరలు తగ్గుతాయి. హొటల్స్ సేవలపై పన్నులు తగ్గించాం. జీఎస్టీతో వన్ నేషన్-వన్ ట్యాక్స్ స్వప్నం సాకారమైంది" అని ప్రధాని తన ప్రసంగంలో వివరించారు.

అంతకుముందు ఎన్నోరకాల పన్నులు ఉండేవి. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లాలన్నా పన్నులు కట్టాల్సి వచ్చేది. గతంలో బెంగళూరులో వస్తువులు హైదరాబాద్‌కు వచ్చి అమ్ముకోవాలంటే ఎంతో కష్టంగా ఉండేది. గతంలో టోల్,ట్యాక్స్‌లతో కంపెనీలు ఇబ్బంది పడేవి. ఆ ప్రభావం వినియోగదారులపై పడేది. 2024లో గెలిచిన తర్వాత జీఎస్టీలపై ప్రాధాన్యం ఇచ్చాం. జీఎస్టీ సంస్కరణలతో అన్నీ వర్గాలతో మాట్లాడాం. వన్ నేషన్ - వన్ ట్యాక్స్ కలలను సాకారం చేశాం. జీఎస్టీ సంస్కరణలతో దేశం మరింత బలపడుతుంది. రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం. ఈ చర్యలతో మధ్య తరగతి జీవితాల్లో ఎంతో మార్పు వచ్చింది. అన్నీ రంగాల్లో సంస్కరణలు వస్తుంటాయి. కొత్త జీఎస్టీతో వస్తువుల ధరలు మరింత తగ్గుతాయి. కొన్నింటిపై పూర్తి మినహాయింపు ఉంటుంది. కొత్తజీఎస్టీతో పేద మధ్య తరగతి ప్రజలకు డబుల్ బోనంజా. నాగరిక దేవోభవన అనే నినాదంలో ముందుకు వెళ్తున్నాం. ఆత్మ నిర్భర్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నాం. టీవీ,ఫ్రిజ్,ఇంటి నిర్మాణంపై ఖర్చు తగ్గుతుంది'అని తెలిపారు. మరోవైపు జీఎస్టీ సంస్కరణల వల్ల సంక్లిష్టమైన పన్నుల నుంచి వినియోగదారులు విముక్తి పొందారని ప్రధాని మోదీ తెలిపారు. ప్రతిరోజూ అవసరమైన వస్తువులు పన్ను రహితంగా లేదా 5 శాతం లేదా 18 శాతం జీఎస్టీ కింద ఉంటాయని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు డబుల్ బొనాంజాగా అభివర్ణించారు. ఎంఎస్ఎంఈలతోపాటు రాష్ట్రాలకు మేలు జరుగుతుందని చెప్పారు. 'స్వదేశీ శ్రేయస్సును పెంచుతుంది. భారత్‌లో తయారు చేసిన ఉత్పత్తులను మనం కొనుగోలు చేయాలి. ప్రతి ఇల్లు, షాపు స్వదేశీని సూచించాలి. ఇది జరిగినప్పుడు భారతదేశం అభివృద్ధి చెందుతుంది' అని మోదీ అన్నారు.

# మన టాలెంట్ చూసి భయపడుతున్నట్లున్నారు

**న్యూఢిల్లీ:** అమెరికా హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు రుసుము భారీ పెంచిన నేపథ్యంలో ఒకవైపు ఆందోళన నెలకొంది. యూఎస్ వెళ్లాలనుకునే భారతీయుల ఆశలకు దాదాపు గండిపడింది. సుమారు లక్ష అమెరికన్ డాలర్ల(రూ. 83 లక్షలు) రుసుము చెల్లిస్తే కానీ కొత్తగా హెచ్ 1 బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారిక అవకాశం ఉండదు. అంటే తమ దేశానికి రావొద్దని పరోక్షంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చేశారు. తమ దేశ సంపదను భారతీయులు కొల్లగొట్టేస్తున్నారనే భయం ట్రంప్‌లో మొదలైనట్లుంది. భారతీయుల్లో టాలెంట్‌కు కొదవ లేకపోవడంతో అమెరికాలోని అవకాశాలను ఇట్టే అందిపుచ్చుకుంటున్నారు. ఈ తరుణంలో హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుము పెంపుతో దీనిని అడ్డుకోవాలనే ప్రయత్నంలో భాగంగా ట్రంప్ తన అసూయను బయటపెట్టేసుకున్నారు. ఎప్పుడూ లేని విధంగా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును పెంచేశారు. దీనిపై కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. ' మన దేశంలోని యువత ప్రతిభకు అమెరికా భయపడినట్లుంది' అంటూ చమత్కరించారు. ఇదే విషయంపై ఓ జాతీయ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గోయల్ మాట్లాడారు. రేపు(సోమవారం, సెప్టెంబర్ 22వ తేదీ) వాణిజ్య చర్చల్లో భాగంగా అమెరికా పర్యటనకు బయల్దేరి



వెళ్లనున్నారు గోయల్. అయితే ముందుగానే అమెరికా విధించిన హెచ్ 1 బీ వీసా రుసుముకు సంబంధించి ఎదురైన ప్రశ్నకు గోయల్ స్పందించారు. దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. టాలెంట్ పరంగా చూస్తే మనవాళ్లు మేటి అని, దాన్ని చూసే అమెరికా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును అమాంతం పెంచేసిందంటూ నవ్వుతూ సెటైర్లు వేశారు. 'మన ప్రతిభను చూసి వాళ్ళు కూడా కొంచెం భయపడుతున్నారు. దానికి కూడా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు' అని చమత్కరించారు. పలు దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ఎదురుచూస్తున్నాయని, భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచకోవడానికి చాలా దేశాలు ముందు వరుసలో ఉన్నాయన్నారు. కాగా, నేటి(ఆదివారం, సెప్టెంబర్ 21వ తేదీ) నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే వర్తించనుంది. ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు తాజాగా విడుదల చేసిన 'ప్రోక్లమేషన్ ఆఫ్ రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సర్టెన్ నాన్‌ఇమ్మిగ్రెంట్ వర్కర్స్' ప్రకటన ప్రకారం హెచ్ 1బీ వీసాలపై కీలకమైన పరిమితులు విధించింది. ట్రంప్ ఆదేశాలను అమలు చేసే యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇదిలా ఉంచితే, పీయూష్ గోయల్ భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 22న అమెరికాకు పయనం కానున్నారు. సెప్టెంబర్ 16న ఢిల్లీలో అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ బృందం.. భారత ప్రతినిధి రాజేష్ అగర్వాల్ తో జరిపిన ఏడు గంటల సుదీర్ఘ సమావేశం తర్వాత ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానంగా రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా విధించిన సుంకాలను తగ్గించడం ఈ చర్చల్లో ఒక కీలక అంశం కానుంది.

# కొత్త వారికే వీసా వార్షిక రుసుము

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1 బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఆ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో వైట్‌హౌస్ కీలక ప్రకటన చేసింది. నేటి నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు తాజాగా విడుదల చేసిన 'ప్రోక్లమేషన్ ఆఫ్ రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సర్టెన్ నాన్‌ఇమ్మిగ్రెంట్ వర్కర్స్' ప్రకటన ప్రకారం హెచ్ 1బీ వీసాలపై కీలకమైన పరిమితులు విధించింది. ట్రంప్ ఆదేశాలను అమలు చేసే యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆ మార్గ దర్శకాల ప్రకారం.. హెచ్ 1 బీ వీసా పొందిన ఈ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చింది.

**మినహాయింపులు:**

అమెరికా పౌరుల జీవిత భాగస్వాములు, పిల్లలు
అమెరికాలో స్థిర నివాసం ఉన్న వ్యక్తులు





వ్యవసాయం, మాంసం ప్రాసెసింగ్, ప్యాకింగ్ హౌసులు, రవాణా వంటి రంగాల్లో పనిచేసే కార్మికులకు మినహాయింపు ఆరోగ్య సంరక్షణ రంగంలోకి వచ్చే ముఖ్యమైన విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు మినహాయింపు ఉంటుంది.

ఈ నిబంధనలు అమెరికాకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్న కొత్త వీసా దారులకు మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే దాఖలైన కానీ ఇంకా వీసా పొందని ధరఖాస్తు దారులకు మాత్రమే వర్తిస్తుంది.

**ఏమిటీ హెచ్-1బీ వీసా?**

విదేశీ నిపుణులను అమెరికాలోని కంపెనీలు ఉద్యోగాల్లో నియమించుకోవడానికి వీలుగా 1990వ దశకంలో అమెరికా ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ చట్టం ద్వారా హెచ్%-%1బీ వీసాలను ప్రవేశపెట్టింది. ఈ వీసాలతో లక్షలాది మంది విదేశీయులు అమెరికాలో ఉద్యోగాలు సంపాదించారు. ఇక్కడే స్థిరపడ్డారు. క్రమంగా పౌరసత్వం కూడా పొందారు. హెచ్%-%1బీ వీసా దరఖాస్తు ఫీజు ప్రస్తుతం 2 వేల డాలర్ల నుంచి 5 వేల డాలర్ల (రూ.1.76 లక్షలు%-% రూ.4.40 లక్షలు) దాకా ఉంది. తొలుత మూడేళ్ల కాలానికి హెచ్%-%1బీ వీసా జారీ చేస్తారు. అవసరాన్ని బట్టి మరో మూడేళ్లు పొడిగిస్తారు. ఈ వీసాలతో అత్యధికంగా ప్రయోజనం పొందుతున్నది భారత నిపుణులే. ఆ తర్వాత చైనా నిపుణులు ఉంటున్నారు. భారత్‌లో ఇంజనీరింగ్ విద్య అభ్యసించిన విద్యార్థుల కల హెచ్-1బీ వీసా అంటే అతిశయోక్తి కాదు. దీని గురించి తెలియనివాళ్లు దాదాపు ఉండరు. సాధారణంగా హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజుతోపాటు ఇతర రుసుములను కంపెనీలే భరిస్తాయి. ఇకపై దీనికోసం ఏటా ఒక్కో విదేశీ ఉద్యోగిపై రూ.88 లక్షలకుపైగా చెల్లించాల్సి రావడం అమెరికా సంస్థలకు పెనుభారమే. అది పరోక్షంగా విదేశీ ఉద్యోగులకు.. ముఖ్యంగా భారతీయులకు నష్టం చేకూర్చనుంది. కంపెనీల అవసరాలు తీర్చేలా అత్యధిక ప్రతిభాపాటవాలు ఉంటే తప్ప హెచ్%-%1బీ వీసాతో అమెరికాలో ఉద్యోగం పొందడం దుర్లభమేనని అంటున్నారు.

# ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఎకౌంట్ హ్యాక్.. పాక్, టర్కీ జెండాలు పోస్ట్ చేసిన హ్యాకర్లు

**ముంబై:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేకు చెందిన సోషల్ మీడియా 'ఎక్స్' ఎకౌంట్ ఆదివారం హ్యాక్ అయ్యింది. హ్యాకర్లు అందులో పాకిస్థాన్, టర్కీ జండాల ఫొటోలను పోస్ట్ చేశారు. దీనిని గుర్తించిన ఏక్‌నాథ్ షిండే సోషల్ మీడియా పర్యవేక్షణ అధికారులు సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆసియా కప్‌లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య రెండో మ్యాచ్ ఆదివారం జరుగనున్నది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే ఎక్స్ ఖాతా హ్యాక్ అయ్యింది. ఇస్లామిక్ దేశాలైన పాకిస్థాన్, టర్కీ జండాల ఫొటోలను హ్యాకర్లు అందులో పోస్ట్ చేశారు. కాగా, ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఎకౌంట్‌ను పర్యవేక్షించే అధికారి దీనిని గమనించారు. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించారు. ఈ నేపథ్యంలో సుమారు 45 నిమిషాల తర్వాత హ్యాక్ అయిన ఏక్‌నాథ్ షిండే 'ఎక్స్' ఖాతాను పునరుద్ధరించినట్లు ఆ అధికారి వెల్లడించారు.



## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం

**చెన్నై:** నిషేధిత తమిళ ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్టీటీఈ) పునరుద్ధరణకు శ్రీలంక మహిళ ప్రయత్నించింది. నకిలీ పాస్‌పోర్ట్ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆమెపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఆమెను ప్రశ్నించనున్నది. శ్రీలంక జాతీయురాలైన లెచ్చుమనన్ మేరీ ఫ్రాన్సిస్కా 2019 డిసెంబర్‌లో టూరిస్ట్ వీసాపై భారత్‌కు వచ్చింది. అయితే వీసా గడువు ముగిసిన తర్వాత కూడా చెన్నైలో ఉండటంతో పాటు నకిలీ పత్రాల ద్వారా భారత్ పాస్‌పోర్ట్ పొందింది. ఈ నేపథ్యంలో 2021 అక్టోబర్‌లో చెన్నై విమానాశ్రయంలో మేరీ ఫ్రాన్సిస్కాను తమిళనాడు సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా, నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది. యాక్టివ్‌గా లేని బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేయడం, ఎల్టీటీఈ క్యాడర్ల పునఃసమూహానికి సహాయపడేందుకు నిధులు మళ్లించేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి. ఆమె వాంగ్మూలాల ఆధారంగా టీ కెన్నిస్టన్ ఫెర్నాండో, కే బాస్కరన్ సహా మరో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించారు. డెన్మార్క్‌లో స్థిరపడిన శ్రీలంక తమిళుడు, మాజీ ఎల్టీటీఈ కార్యకర్త ఉమాకాంతన్‌తో శ్రీలంక మహిళకు సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది.

POST-OFFER ADVERTISEMENT IN ACCORDANCE WITH REGULATION 18(12) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED, ("SEBI (SAST) REGULATIONS") FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

**VILIN BIO MED LIMITED**

(CIN: L24230TG2005PLC046689)
Having its registered office at Plot No. 43, H. No. 8-2-269/S/43, 2nd Floor, Sagar Co-op Housing Society Ltd., Road No.2, Banjara Hills, Khairtabad, Hyderabad, Telangana, India, 500034
e-mail ID: cs@vilinbiomed.co.in; Tel: 040- 79618843, website: www.vilinbiomed.co.in

**OPEN OFFER FOR ACQUISITION OF UP TO 36,27,000 (THIRTY SIX LAKHS TWENTY SEVEN THOUSAND ONLY) FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF ₹10/- EACH ("EQUITY SHARES") REPRESENTING THE 26.00% OF THE VOTING SHARE CAPITAL OF VILIN BIO MED LIMITED ("TARGET COMPANY") FROM THE PUBLIC SHAREHOLDERS OF TARGET COMPANY, AT A PRICE OF ₹23.40/- (RUPEES TWENTY THREE AND PAISA FORTY ONLY) ('OFFER PRICE'), PAYABLE IN CASH, BY MR. ALLU RAMA KRISHNA REDDY ("ACQUIRER-1"), MS.VENNA PRAVALLIKA ("ACQUIRER-2"), MR. JULAKANTI NAGA AVINASH REDDY ("ACQUIRER-3"), MR. MADDULA JWALA VEERAVENKATA PANDURANGA PRANEETH ("ACQUIRER-4"), MR. ADI MOHAN RAO ("ACQUIRER-5"), MR. SHANKAR REDDY KATIREDDY ("ACQUIRER-6"), MR. KUNDOOR KARUNAKAR REDDY ("ACQUIRER-7") AND MR. SHAIK SHARAZ ("ACQUIRER-8") (HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'ACQUIRERS') ALONG WITH MS. RAMIZA SHAIK ('PAC 1') AND MR. SHARAF SHAIK ('PAC 2') HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'PACs') PURSUANT TO AND IN COMPLIANCE WITH THE REQUIREMENTS OF THE SEBI (SAST) REGULATIONS (THE "OPEN OFFER" OR "OFFER").**

This post-offer advertisement ('Post-Offer Advertisement') is being issued by AFCO Capital India Private Limited ("Manager to the Offer), in respect of the Open Offer, for and on behalf of the Acquirers along with PACs to the Public Shareholders of the Target Company in compliance with Regulation 18(12) and other applicable provisions of the SEBI (SAST) Regulations.

This Post Offer Advertisement should be read in continuation of and in conjunction with: (a) Public Announcements dated March 27, 2025 ('PA'); (b) the Detailed Public Statement dated April 04, 2025 that was published in (i) Financial Express (English) all over India; (ii) Jansatta (Hindi) all over India; (iii) Pratahkal (Marathi) in Maharashtra; and (iv) Prajajyothi (Telugu) in Telangana State ('DPS'); (c) the Corrigendum to Public Announcement dated April 04, 2025; (d) Draft Letter of Offer dated April 15, 2025 ('Draft Letter of Offer'); (e) the Letter of Offer ("LOF') dated August 18, 2025 along with Form of Acceptance ("LOF"); (f) Corrigendum to the PA, DPS and DLOF published in the Newspapers on August 26, 2025 ('Corrigendum'); and (g) Pre offer advertisement published in different newspapers across states on August 28, 2025 and on August 29, 2025 (due to Ganesh Chaturthi holiday). This Post Offer Advertisement is being published in all such aforesaid newspapers in which the DPS was published.

Capitalized terms used but not defined in this Post-Offer Advertisement shall have the meanings assigned to such terms in the LOF.

**The Public Shareholders of the Target Company are requested to kindly note the following information with respect to the Open Offer:**

| | | | |
|---|---|---|---|
| 1. | Name of the Target Company | : | Vilin Bio Med Limited |
| 2. | Name of Acquirers / PAC | : | Acquirers:<br>Acquirer 1 - Mr. Allu Rama Krishna Reddy<br>Acquirer 2 - Ms. Venna Pravallika<br>Acquirer 3 - Mr. Julakanti Naga Avinash Reddy<br>Acquirer 4 - Mr. Maddula Jwala Veeravenkata Panduranga Praneeth<br>Acquirer 5 - Mr. Adi Mohan Rao<br>Acquirer 6 - Mr. Shankar Reddy Katireddy<br>Acquirer 7 - Mr. Kundoor Karunakar Reddy<br>Acquirer 8 - Mr. Shaik Sharaz<br>PACs:<br>PAC-1 - Ms. Ramiza Shaik<br>PAC-2 - Mr. Shaik Sharaf |
| 3. | Name of the Manager to the Open Offer | : | AFCO Capital India Private Limited |
| 4. | Name of the Registrar to the Open Offer | : | Bigshare Services Pvt. Ltd. |
| 5. | Open Offer Details | : | |
| 5.1 | Date of Opening of the Open Offer | : | September 1st, 2025 |
| 5.2 | Date of Closure of the Open Offer | : | September 15th, 2025 |
| 6. | Date of Payment of Consideration | : | September 29, 2025.<br>None of the Public Shareholders of the Target Company have tendered their shares in the open offer; accordingly, payment of consideration is not applicable. |
| 7. | Details of Acquisition | : | |

| | Particulars | Proposed in the Open Offer Document (Assuming full acceptance in the offer) | | Actuals | |
|---|---|---|---|---|---|
| 7.1 | Offer Price (per equity share) | 23.40 | | 23.40 | |
| 7.2 | Aggregate number of shares tendered | 36,27,000 | | Nil | |
| 7.3 | Aggregate number of shares accepted | 36,27,000 | | Nil | |
| 7.4 | Size of the Offer (Number of shares multiplied by Offer Price per share) | Rs. 8,48,71,800 | | Not Applicable | |
| | | Number | In % | Number | In % |
| 7.5 | Shareholding of the Acquirers before Agreement / Public Announcement | | | | |
| | Mr. Allu Rama Krishna Reddy ("Acquirer-1") | Nil | Nil | Nil | Nil |
| | Ms. Venna Pravallika ("Acquirer-2") | Nil | Nil | Nil | Nil |
| | Mr. Julakanti Naga Avinash Reddy ("Acquirer-3") | Nil | Nil | Nil | Nil |
| | Mr. Maddula Jwala Veeravenkata Panduranga Praneeth ("Acquirer-4") | Nil | Nil | Nil | Nil |
| | Mr. Adi Mohan Rao ("Acquirer-5") | 60,000 | 0.43 | 60,000 | 0.43 |
| | Mr. Shankar Reddy Katireddy ("Acquirer-6") | Nil | Nil | Nil | Nil |
| | Mr. Kundoor Karunakar Reddy ("Acquirer-7") | Nil | Nil | Nil | Nil |
| | Mr. Shaik Sharaz ("Acquirer-8") | 88,000 | 0.63 | 88,000 | 0.63 |
| | Ms. Ramiza Shaik ("PAC-1") (1) | 24,000 | 0.17 | 24,000 | 0.17 |
| | Mr. Sharaf Shaik ("PAC-2") (1) | 4,000 | 0.03 | 4,000 | 0.03 |
| 7.6 | Shares acquired by way of Agreement | | | | |
| | Mr. Allu Rama Krishna Reddy ("Acquirer-1") | 11,12,830 | 7.98 | 11,12,830 | 7.98 |
| | Ms. Venna Pravallika ("Acquirer-2") | 13,35,400 | 9.57 | 13,35,400 | 9.57 |
| | Mr. Julakanti Naga Avinash Reddy ("Acquirer-3") | 8,90,260 | 6.38 | 8,90,260 | 6.38 |
| | Mr. Maddula Jwala Veeravenkata Panduranga Praneeth ("Acquirer-4") | 4,45,130 | 3.19 | 4,45,130 | 3.19 |
| | Mr. Adi Mohan Rao ("Acquirer-5") | 4,45,130 | 3.19 | 4,45,130 | 3.19 |
| | Mr. Shankar Reddy Katireddy ("Acquirer-6") | 17,80,520 | 12.76 | 17,80,520 | 12.76 |
| | Mr. Kundoor Karunakar Reddy ("Acquirer-7") | 6,67,700 | 4.79 | 6,67,700 | 4.79 |
| | Mr. Shaik Sharaz ("Acquirer-8") | 17,80,230 | 12.76 | 17,80,230 | 12.76 |
| | Ms. Ramiza Shaik ("PAC-1") | Nil | Nil | Nil | Nil |
| | Mr. Sharaf Shaik ("PAC-2") | Nil | Nil | Nil | Nil |
| 7.7 | Shares acquired by way of Open Offer | 36,27,000 | 26.00 | Nil | Nil |
| 7.8 | Shares acquired after Detailed Public Statement | Nil | Nil | Nil | Nil |
| 7.9 | Post offer shareholding of Acquirers along with PACs | 1,22,60,200 | 87.89 | 86,33,200 | 61.89 |
| 7.10 | Pre and Post offer shareholding of the public (other than the Acquirers & PACs): | | | | |
| | Pre-offer | 50,10,001 | 35.91 | 50,10,001 | 35.91 |
| | Post-offer | 13,83,001 | 9.91 | 50,10,001 | 35.91 |

**Notes:** (1) Mr. Sharaf Shaik and Ms. Ramiza Shaik acquired 4,000 and 24,000 equity shares, respectively, of the Target Company on the date of the Public Announcement, i.e., March 27, 2025. Ms. Ramiza Shaik was an existing shareholder of the Target Company, while Mr. Sharaf Shaik acquired equity shares on the date of the Public Announcement and did not hold any shares prior to that date.

The Acquirers along with PACs accepts full responsibility for the information contained in this Post-Offer Public Announcement and for his obligations specified under SEBI (SAST) Regulations.

A copy of this Post-Offer Public Announcement will be accessible on the websites of Securities and Exchange Board of India at www.sebi.gov.in, BSE Limited at www.bseindia.com and the registered office of the Target Company.

**ISSUED ON BEHALF OF THE ACQUIRERS ALONG WITH PACs BY THE MANAGER TO THE OFFER**

AFCO GROUP

**AFCO CAPITAL INDIA PRIVATE LIMITED**
CIN: U74110MH2012PTC234042
Address: 604-605, Cosmos Plaza, J.P Road, Near D.N Nagar Metro Station, Andheri (West), Mumbai-400053
**Tel:** 022-26378100; **Fax:** +91 22 2282 6580
**Contact Person:** Mr. Atul B Oza / Nikita Bansal
**E-mail:** capital@afcogroup.in;
**Investor Grievance E-mail:** investorgrievances@afcogroup.in
**website:** www.afcogroup.in
**SEBI Registration Number:** INM000012555
**Validity:** Permanent

**Date: 22/09/2025**
**Place: Mumbai**

# విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలు

**కాకినాడ :** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలొస్తున్నాయి.. అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌పార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న సమయంలోనే మరికొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు మిస్ అవ్వడం సంచలనంగా మారింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా అనగానే ఇటీవల కాలంలో ఆక్వాసాగు విపరీతంగా పెరిగింది.. ముఖ్యంగా తీరగ్రామాల్లో అయితే ఈ సాగు వైపు అనేక మంది రైతులు మళ్లుతున్నారు.. ఆక్వాసాగుకు ఖచ్చితంగా ఏరియేటర్లు అవసరం కాగా వాటిని తిప్పేందుకు, ఇతర నీటి అవసరాలకు విద్యుత్తు వినియోగం తప్పని సరి అయ్యింది.. దీంతో విద్యుత్తు శాఖ అధికారులకు ఈ పరిస్థితి వరంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఆక్వా చెరువుల నిర్వహణకు ప్రభుత్వం రాయితీపై విద్యుత్తును అందిస్తుండగా అనధికార ఆక్వాసాగుకు నిభందనలు అడ్డంకిగా మారడంతో దొడ్డిదారిన కనెక్షన్లు పొంది ట్రాన్స్‌పార్మర్లు ఏర్పాటు చేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈక్రమంలోనే ఆవాస ప్రాంతాల వద్దనున్న ట్రాన్సఫార్మర్లను సైతం మాయం చేసి గుట్టుచప్పుడు కాకుండా ఆక్వా చెరువుల వద్ద లక్షల రూపాయలు తీసుకుని అడ్డగోలుగా ఏర్పాటు చేస్తున్నారని ట్రాన్స్‌ఫార్మర్లు మాయం అయిన కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలొచ్చి మాయం అవుతున్నాయని ఎవ్వరిని కదిపినా ఎటకారంగా మాట్లాడుతున్నారు..మరి ఏమయ్యుంటాయి..? అని ప్రశ్నిస్తే కంచే చేను మేస్తొందేమో అని సమాధానం చెబుతున్నారు.. ఇలా విద్యుత్తు శాఖల్ మాత్రం అవినీతి అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌పార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న క్రమంలోనే అమలాపురం పట్టణానికి ఆనుకుని ఉన్న అబ్బిరెడ్డి కాలనీలో ట్రాన్స్‌కో సబ్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సుమారు 6 నెలలు పాటు ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వగా ఇటీవలే స్థానికంగా ఉన్న జనసేన వార్డు మెంబర్ చందాల సతీష్ కు అనుమానం రావడంతో స్థానిక లైన్‌మేన్ పి.శ్రీనివాసరావును ఆరా తీయగా



నీళ్లు నమిలాడని, ఆతరువాత తేరుకుని ఏఈ సుగుణ తీసి వేరే చోట వేయమంటే వేశామని చెప్పుకొచ్చాడని ఆయన తెలిపాడు. ఇదే తరహాలో పలు చోట్ల గుట్టు చప్పుడు కాకుండా తీసివేసి వేరేచోటుకు తరలించినట్లు ట్రాన్స్ కో సిబ్బందిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..ఇటీవల కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల కొరత తీవ్రంగా ఉండడంతో ఆవాస ప్రాంతాలనుంచి ఆక్వాచెరువుల వద్దకు గుట్టుచప్పుడు కాకుండా మార్చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటిని ఆక్వా అవసరాలకు తాత్కాలికంగా తరలించుకుపోతున్నారని, ఈ చర్యల వల్ల విద్యుత్తుశాఖ అధికారులకు, సిబ్బందికి లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో భవన సముదాయంలో ఏకంగా ఏడు 5 స్టార్ రేటింగ్ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టు చప్పుడు కాకుండా తరలించుకుపోయి వాటి స్థానంలో కాలం చెల్లిన ట్రాన్స్‌ఫార్మర్లను పెట్టారని, దీనిపై అధికారుల విచారణ ఇప్పటికీ నిగ్గు తేలడం లేదు. సరిగ్గా అబ్బిరెడ్డివారి కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కూడా పక్కాగా ఆక్వా చెరువుల వద్దకే తరలించుకుపోయారని, ఈ విషయం బట్టబయలవ్వడం వల్లనే కొత్త కథలకు తెరలేపుతున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అయితే విద్యుత్తుశాఖ అధికారులు మాత్రం వేరే చోట లో వోల్టేజీ సమస్యలున్న చోట ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేశామని చెప్పుకొస్తుండగా అవి ఎక్కడ ఏర్పాటు చేశారో తెలపాలని అడుగుతుంటే మాత్రం నీళ్లు నములుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. త్వరగా విచారణ చేసి ట్రాన్స్‌ఫార్లర్లు తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బ్లాక్‌ను వైట్‌గా మనీ లిక్కర్ కేసులో విస్తుపోయే నిజాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. స్కామ్‌లో బ్లాక్ మనీని వైట్‌గా మార్చడం, విదేశాలకు తరలించారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి వివిధ సూట్‌కేసు కంపనీల్లో పెట్టుబడులు పెట్టారనే అనుమానాలు ఉన్నాయి. వాటిని నిగ్గుతేల్చే పనిలో పడింది ఈడీ. అందుకే ఈ ఉదయం నుంచి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ స్కామ్‌లో ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీలాండరింగ్ మధ్యవర్తులపై ఫోకస్ పెట్టింది. అందుకే గురువారం ఉదయం నుంచి హైదరాబాద్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటకతో సహా దేశవ్యాప్తంగా ఉన్న అనుమానితుల ఇళ్లు ఆఫీసులపై సోదాలు నిర్వహించింది. ఇరవైకి పైగా ప్రాంతాల్లో ఏక కాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 8 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ముందు ఈ స్కామ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆ సిట్ చేసిన దర్యాప్తు, నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ జోక్యం చేసుకుంది. ఇందులో మనీలాండరింగ్ ఆరోపణలు ఉండి, భారీగా నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తం చేయడంలో కేస్‌ను టేకప్ చేసింది. బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు హవాలా ప్రక్రియ ద్వారా దాదాపు ?3,500 కోట్లు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఇందులో కీలక పాత్ర ఉన్న వారిపై ఈడీ దృష్టి పెట్టింది. వారే లక్ష్యంగా సోదాలు చేస్తోంది. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న డిస్టిలరీల నుంచి కూడా ఇప్పటికే ఇఆ వాంగ్మూలాలు తీసుకుంది. జైలులో ఉన్న ప్రధాన నిందితుడు రాజ్ కాసిరెడ్డి వాంగ్మూలం కూడా రికార్డు చేసింది. వాటి ఆధారంగానే ప్రస్తుతం ఈ




సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. 2019-2024 మధ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి సరఫరా ఆర్డర్‌లను పొందడానికి 16 మద్యం కంపెనీలు 1,677 కోట్ల రూపాయల లంచం ఇచ్చాయని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ కేసు నమోదు చేసింది. దీనికి బదులుగా ఆయా కంపెనీలు 10,835 కోట్ల విలువైన కాంట్రాక్టులు పొందినట్లు పేర్కొంది. జగన్ ప్రభుత్వ హయాంలో ౦ఖూఃఅఛ 23 వేల కోట్ల రూపాయల విలువైన సరఫరా ఆర్డర్‌లను జారీ చేసిందని, వాటిలో 90% కంటే ఎక్కువ 111 రిజిస్టర్డ్ మద్యం కంపెనీలలో కేవలం 40 కంపెనీలకు మాత్రమే వెళ్ళాయని ౨మి తెలిపింది. 3,500 కోట్లకుపైగా లంచాలు బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు, హవాలా ఆపరేటర్ల ద్వారా మళ్లించినట్టు అనుమానిస్తోంది. సిట్ దర్యాపులో వెలుగు చూసిన అంశాల ఆధారంగానే ఇఆ మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ప్రయోగించింది. నిందితులకు, ఆయా సంస్థలు సమన్లు ??జారీ చేసింది. ఇప్పుడు సోదాలు చేస్తోంది.

# జగన్ చుట్టూ చక్రబంధం

**విజయవాడ :** వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ చుట్టూ చక్రబంధం బిగుసుకుంటుందా? అంటే అవుననే అంటున్నారు. అనేక విషయాలు జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పేట్లు లేదని సంకేతాలు కనిపిస్తున్నాయి. జగన్ పై కేంద్ర ప్రభుత్వం వైఖరి మారినట్లు కనపడుతుందంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కొంత కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు వేగంగా అడుగులు వేయడం చూస్తుంటే జగన్ కు కష్టాలు చుట్టుముడుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఘటనలు ఇందుకు కారణమని వైసీపీలోని చాలా మంది నేతలు భావిస్తున్నారు. జగన్ చుట్టూ చక్రబంధం వేస్తున్నట్లే కనిపిస్తుంని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు చేసిన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు పక్కా పొలిటికల్ లీడర్. తాను జగన్ పై ఏదో కేసులు పెట్టి జైలుకు పంపితే అది సానుభూతిగా మారి జగన్ కు వరంగా మారుతుంది. రాజకీయంగా నష్టం జరిగేది టీడీపీకే. అందుకే ఈసారి ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపైన పెట్టినట్లు కనిపిస్తుంది. దానివల్ల సానుభూతి గ్రాఫ్ చాలా వరకూ తగ్గించే వీలుందన్నది చంద్రబాబు అంచనా. గతంలో తనను 52 రోజుల పాటు



జైలులో వేయడంతోనే ఈసారి టీడీపీకి అంత గా ప్రజలు పట్టం కట్టారు. అదే పద్ధతిలో తాను వెళితే.. అదే సానుభూతి జగన్ కు చేరుతుందని అంచనా వేసిన పెద్దాయన ఇప్పటి వరకూ ఎలాంటి కేసుల విషయంలో దూకుడు ప్రదర్శించలేదు. తన పార్టీ నేతలు, కార్యకర్తలు ఈవిషయంలో అసంతృప్తిగా ఉన్నప్పటికీ చంద్రబాబు దూరాలోచనతో దానిని పట్టించుకోనట్లు వదిలేస్తున్నారు. ఇక తాజాగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తిరిగి దర్యాప్తు చేయడానికి తాము సిద్ధమని సీబీఐ సుప్రీంకోర్టుకు చెప్పడాన్ని కూడా కొందరు ఉదహరిస్తున్నారు. 2019లో వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగితే అందులో ఎవరి ప్రమేయం ఉందన్నది ఇంత వరకూ తేలలేదు. సీబీఐ ఒక దశలో తాము దర్యాప్తు పూర్తి చేశామని చెప్పేసింది. కానీ చివరకు సీబీఐ తాము విచారణ చేపట్టడానికి సిద్ధమని చెప్పడం బట్టి చూస్తుంటే జగన్ కు కొన్ని చిక్కులు తప్పేలా లేవని అంటున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారుల సోదాలు నిర్వహించడాన్ని బట్టి చూస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలే జగన్ చుట్టు ఉచ్చు బిగుస్తున్నట్లు తెలిసింది. ఇన్నాళ్లూ హస్తినతో మంచి సంబంధ బాంధవ్యాలు మెయిన్ టెయిన్ చేసిన జగన్ కు ఈసారి మాత్రం ఆసరా దొరికే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరి ఈ చక్రబంధం నుంచి జగన్ ఎలా తప్పించుకుంటారో చూడాలి.

## జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు భారీ ఊరట

-మొదటిపేజీ తరువాయి

వేలాది మంది వ్యాపారులు, అకౌంటెంట్లు, అధికారులు, ఉద్యోగులు, నిపుణులు అభినందించారని రాష్ట్ర పన్నులు, వాణిజ్య పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఏ ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్టీ 2.0 అనేది కేవలం పన్ను సంస్కరణ కాదు.. ఇది ప్రజలే ముందు అనే విధానం. ఇది ఖర్చులను తగ్గిస్తుంది, అనుసరించే విధానాన్ని సులభతరం చేయడంతోపాటు ప్రతి ఇంటిని, రైతులను, విద్యార్థు లను శక్తివంతం చేయడంతోపాటు వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ట్రాక్టర్ల నుండి పాఠ్యపుస్తకాలు, మందుల వరకు ఆదా చేసిన ప్రతి రూపాయి సుస్థిరాభివద్ధికి దోహదపడుతుంది. సోమవారం నుంచి అమల్లోకి రానున్న 'జీఎస్టీ 2.0 నెక్స్ట్%-%జెన్ సంస్కరణలు' భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయి. ఈ సంస్కరణల ద్వారా అదనంగా దాదాపు ?2 లక్షల కోట్ల ప్రయోజనం లభిస్తుందని అంచనా. 'ప్రజలే ముఖ్యం' అనే విధానంతో తీసుకొచ్చిన ఈ కొత్త జీఎస్టీ విధానం ప్రతి ఇంటికీ, రైతులకు, విద్యార్థులకు, వివిధ రంగాలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు ఈ మార్పు వల్ల రూ. 8,000 కోట్ల ప్రయోజనం లభించనుంది. వస్తువులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గింది. వెన్న, నెయ్యి, పనీర్, సబ్బులు, షాంపూ, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీ వంటి వాటిపై పన్ను తగ్గింది. అలాగే, పాశ్చరైజ్డ్ పాలు, ప్యాకేజ్డ్ పనీర్, బ్రెడ్ వంటి వాటికి జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు లభించింది. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టీవీలు, ఏసీలు, సిమెంట్ వంటి వాటిపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో మధ్యతరగతి వారికి పెద్ద ఊరట లభించింది. అంతేకాకుండా, స్వీట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీమ్స్‌పై పన్ను 5 శాతానికి తగ్గింది. వ్యవసాయ రంగానికి ఉపయోగపడే ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్లపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. ఇది రైతులకు భారీ సహాయంగా సహాయపడనుంది. అలాగే, చేనేత, చేతివత్తుల వారిని ప్రోత్సహించడానికి, వారి ఉత్పత్తులైన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాలపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించారు. దీనివల్ల ఎగుమతులు పెరగడానికి అవకాశం లభిస్తుంది.

## బాబు వల్లే పోలవరం ధ్వంసం.. ఫైల్ ఓపెన్ చేసిందెవరు?

-మొదటిపేజీ తరువాయి

పూర్తి కాకుండా డయాఫ్రమ్ వాల్ ఎలా కట్టారు?. కుప్పానికి నీళ్లు ఇచ్చానంటూ చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. పోలవరానికి శంకుస్థాపన చేసి, అన్ని అనుమతులు తీసుకువచ్చింది వైఎస్సార్. కుడి కాల్వకు భూసేకరణ 10628 ఎకరాలు 2004 నుంచి 2014 మధ్య జరిగింది. ఎడమ కాలువకు 10343 ఎకరాల భూ సేకరణ కూడా ఇదే సమయంలో జరిగింది. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ధ్వంసం చేశారు. పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ కేంద్రం బాధ్యత. పోలవరం ప్రాజెక్టును చేతుల్లోకి తీసుకుని చంద్రబాబు చారిత్రక తప్పిదం చేశారు. సెప్టెంబర్ 8, 2016లో అరుణ్ జైట్లీతో చంద్రబాబు ఒప్పందం కారణంగా చాలా నష్టపోయాం. రూ. 50వేల కోట్ల ప్రాజెక్టును చంద్రబాబు రూ. 20వేల కోట్లకు ఒప్పుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక కేంద్రానికి చెప్పి రూ. 48వేల కోట్లకు ఒప్పించాం. పోలవరంపై చంద్రబాబు తప్పుడు విధానాలు వల్ల చాలా నష్టం జరిగింది. పోలవరం కోసం వైఎస్ జగన్ అనేక సార్లు ఢిల్లీకి వెళ్లారు. మూసేసిన పోలవరం ఫైల్‌ను వైఎస్ జగన్ ఓపెన్ చేయించారు. పోలవరంపై కనీసం అడిగే పరిస్థితుల్లో కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం లేదు. మేం సాధించిన డబ్బులే పోలవరం ప్రాజెక్ట్‌పై కూటమి ప్రభుత్వానికి ఇస్తున్నారు. పోలవరం డబ్బులు అక్టోబర్ 2024లో వస్తే జనవరి 2025లో ఖర్చు చేస్తారు. జలయజ్ఞంలో భాగంగా వైఎస్సార్ 83 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వైఎస్సార్ చనిపోయే నాటికి 43 ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. ఆయన హయాంలో 32 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇచ్చారు. హంద్రీ-నీవాపై చంద్రబాబు చాలా దారుణంగా అబద్ధాలు చెబుతున్నారు. హంద్రీ-నీవాపై సింహభాగం పనులు వైఎస్సార్ పూర్తి చేశారు. జల యజ్ఞంలో మిగిలిన పనులను వైఎస్ జగన్ పరుగులు పెట్టించారు' అని తెలిపారు.

## ఆర్డీటీ సేవలు కొనసాగించే బాధ్యత మాది

-మొదటిపేజీ తరువాయి

ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. విదేశాల నుంచి ఆర్డీటీకి వచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన అనుమతులను ఫారిన్ కంట్రి బ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఏ) కింద నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో నిధుల సమస్య తీవ్రతరం కావడంతో ఆర్డీటీ ద్వారా సేవలు అందించే ఆస్పత్రులు మూతపడటమే కాకుండా ఇంటి నిర్మాణాలు, విద్య ఇతర సేవలు పేదలకు అందకుండా నిలిచిపోయే ప్రమాదం నెలకొంది. రాయలసీమతో పాటు తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 4 వేలకు పైగా గ్రామాల్లో అందుతున్న ఆర్డీటీ సేవలు కుంటుపడే అవకాశం ఉంది. దీంతో ఎలాగైనా కేంద్రంపై ఒత్తిడి పెంచి ఎఫ్‌సీఆర్ఏను రెన్యూవల్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అయినా ఆలస్యం అవుతుండటంతో నిధుల సమస్య తీవ్ర రూపం దాల్చుతున్న సమయంలో సహకారం అందించి ఎలాగైనా ఆర్డీటీని కాపాడాలని ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ఆదివారం మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి స్పందిస్తూ.. ఆర్డీటీ అంటే ఒక స్వచ్ఛంద సంస్థ కాదు. లక్షలాది పేదల బతుకుల్లో వెలుగు నింపిన ఆశా కిరణం. ఆర్డీటీ వంటి మానవతా సంస్థకు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చాయి. వాటిని శాశ్వతంగా పరిష్కరించి ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటాం' అని విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. సమస్య శాశ్వత పరిష్కారానికి అన్ని మార్గాలు చూస్తున్నామని, కేంద్రంతో ఇదివరకే సంప్రదించామని, ఆర్డీటీ సేవలు కొనసాగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తాం. తెలుగు ప్రజలతో ఆత్మీయ, మానవతా సేవా బంధం పెనవేసుకున్న ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉంది. ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, విద్య, వైద్య, ఉపాధి, ఆర్థిక రంగాల ద్వారా ప్రజలకు ఆర్డీటీ అందించిన అన్ని సేవలూ యథాతథంగా త్వరలోనే కొనసాగించేందుకు పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తున్నామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేసినా.. నష్టమేమీ లేదు..

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ప్రతిపక్ష హెూదా ప్రజలు ఇవ్వాలని హితవు పలికారు. ప్రతిపక్ష హెూదా ఇచ్చే సీట్లు రాలేదు కాబట్టి పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ అసెంబ్లీకి రావాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హెూదా కావాలని చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారని అనిత ఆరోపించారు. ప్రతిపక్ష హెూదా అనేది చాక్లెటో, బిస్కెటో కాదని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అసెంబ్లీలో సీఎం చంద్రబాబుని అవమానిస్తే ఆయన వాకౌట్ చేసి వెళ్లిపోయారని గుర్తు చేశారు. కానీ టీడీపీ



ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లొద్దని చంద్రబాబు చెప్పలేదని పేర్కొన్నారు. తమ ఎమ్మెల్యేలు గత ప్రభుత్వంలో ప్రజల తరఫున అసెంబ్లీకి వచ్చి పోరాటం చేశారని ధీమా వ్యక్తం చేశారు. జగన్ అసెంబ్లీకి రాకపోతే మిగిలిన వైసీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలని హెూమ్ మంత్రి అనిత డిమాండ్ చేశారు. జగన్ రాకపోతే అసెంబ్లీ ఆగదని తెలిపారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వెళ్తే నష్టమేమీ లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరుగుతుందని.. విచారణ పూర్తయిన తర్వాత లిక్కర్ స్కామ్‌పై మాట్లాడుతామని అనిత వెల్లడించారు.

## సంపాదకీయం

# మావోయిస్టుల్లో మార్పు సాధ్యమేనా

ఆపరేషన్ కగార్.. మావోయిస్టులను కంగారెత్తిస్తున్నాయి. అందుకే కాల్పుల విరమణ పాటిద్దాం.. చర్చలకు సిద్ధం అని చెప్పడం సంచలనంగా మారింది.ఇకపై ప్రజా పోరాటాల్లో పాల్గొంటామన్న మావోలు. మావోయిస్టు పార్టీ తీసుకున్న సంచలన నిర్ణయం చుట్టూ పెద్ద కథే నడుస్తోంది. ఆయుధాలను వదిలి సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ పాటించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేటెస్ట్ గా ఒక ప్రకటన రిలీజ్ అయింది. అభయ్ పేరుతో చలామణి అవుతున్న కిషన్ సోదరుడు మల్లోజుల వేణుగోపాల్ ఫోటోను తాజా స్టేట్ మెంట్లో ప్రింట్ చేశారు. అంతే కాదు ప్రజాభిప్రాయాలు పంచుకునేందుకు ఫేస్ బుక్, ఈ మెయిల్ ఐడీలను జత చేశారు. నిజానికి మావోయిస్టులు గతంలో ఎన్నడూ ఇలా చేసిన దాఖలాల్లేవు. కానీ ఇది నిజమే అంటున్నారు. నెల రోజుల తర్వాత బయటికొచ్చిన స్టేట్మెంట్. ఆగస్టు 15వ తేదీతో ఉన్న ఈ స్టేట్ మెంట్ నెల రోజుల తర్వాత అంటే సెప్టెంబర్ 16న రాత్రి వెలుగులోకి వచ్చింది. శాంతి చర్చకు సిద్ధమే అన్న సంకేతాలు పంపారు. ఈఏడాది మార్చి నుంచి మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వంతో శాంతిచర్చలకు నిజాయతీగా ప్రయత్నిస్తోందని, మే 10న పార్టీ ప్రధాన కార్యదర్శి స్వయంగా పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్లు ప్రస్తావించారు. ప్రభుత్వానికి కాల్పుల విరమణ ప్రతిపాదించారు. అయితే కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా రియాక్ట్ కాలేదు. ఒకవైపు తుపాకులు చేతబట్టి ఇంకోవైపు చర్చలు అంటే ఎలా అని క్వశ్చన్ కూడా చేశారు. వీటికి తోడు 2024 జనవరి నుంచి బలగాలతో కూంబింగ్ ముమ్మరం చేయించి దొరికితే ఎన్ కౌంటర్ అన్నట్లుగా వ్యవహారం నడిపిస్తోంది. చాలా మంది ఎన్ కౌంటర్లలో హతమయ్యారు. ఇందులో పార్టీ అగ్రనేతల నుంచి కామన్ మావోయిస్టుల దాకా ఉన్నారు. మే 21న గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో పార్టీ ప్రధానకార్యదర్శి బస్వరాజ్‌తో పాటు 28 మంది చనిపోయారు. ఆపరేషన్ కగార్‌ను స్పీడప్ చేసిన కేంద్రం. పైగా కేంద్రం ఆపరేషన్ కగార్ ను స్పీడప్ చేసింది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల అంతమే పంతంగా ముందుకెళ్తోంది. మొన్నటికి మొన్న కర్రెగుట్టల్ని జల్లెడ పట్టి కథ ముగించారు. ఇంకా కూంబింగ్స్ పెద్ద ఎత్తున సాగుతున్నాయి. గ్రౌండ్ నుంచి హెలికాప్టర్లు ఇలా అన్ని చోట్లా గాలింపు పెరగడంతో మావోయిస్టులకు షెల్టర్ కరువైంది. దీంతో బస్వరాజ్ ఆలోచనలకు తగ్గట్లుగా శాంతిచర్చలను ముందుకు తీసుకెళ్లాలని తాము నిర్ణయించుకున్నామంటోంది మావోయిస్టు పార్టీ. ఆయుధాలు విదలి జనజీవన స్రవంతిలో కలవాలన్న ప్రధాని సూచనతో తాము వెపన్స్ వదిలేయాలని డిసైడ్ చేసుకున్నామంటున్నారు. హోంమంత్రి లేదంటే ఆయన ప్రతినిధి ఎవర్ని నియమించినా చర్చలకు సిద్ధమంటున్నారు. అయితే తమ అభిప్రాయం చెప్పడానికి తమ ఇతర సహచరులు, అలాగే జైళ్లలో ఉన్న మావోయిస్టు నేతలను సంప్రదించి నిర్ణయం ప్రకటిస్తామని, ఇందుకోసం నెల రోజుల టైం ఇవ్వాలన్నారు. ఆ లోపు కూంబింగ్ వద్దు.. బలగాల కాల్పులు వద్దు అని కోరుకుంటున్నారు. చర్చల విషయంలో ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారానైనా తమ అభిప్రాయాలను పంచుకోవడానికి రెడీ అంటున్నారు. సో ఇప్పుడు అసలు గేమ్ షురూ కాబోతోంది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల్ని నామరూపాల్లేకుండా చేయాలని, పూర్తిగా రెడ్ కారిడార్ అన్నదే లేకుండా చేయాలన్న లక్ష్యంతో కేంద్రం ఉంది. అయితే మావోయిస్టులను లొంగిపోయేలా చేయడం, లేదంటే ఎన్ కౌంటర్లలో హతమార్చడం ఈ రెండే టార్గెట్. మధ్యలో చర్చలకు తావు లేదని కేంద్రం అంటోంది. మరి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందన్నది కీలకంగా మారింది. మావోయిస్టుల్లో ఇప్పుడు అగ్రనేతలంతా చాలా వరకు ఎన్ కౌంటర్ అయ్యారు. కొందరే మిగిలారు. అందులో చాలా మంది లొంగిపోవడానికి రెడీగా లేరు. చావో రేవో అంటున్నారు. అటు మరికొందరు కగార్ తో ఏ ఒక్కరు కూడా బతికే పరిస్థితి లేదంటున్నారు. అందుకే ఆయుధాలు వదిలి చర్చలకు ప్రయత్నిద్దామని చెప్పి ఇలా లేఖ రిలీజ్ చేశారా? అసలు ఈ లేఖ నిజమా కాదా అన్నది కూడా మరో డౌట్ గా మారింది. మరిప్పుడు గేమ్ ఎలా మారబోతోంది? జనంలోనే ఉండి పోరాటాలు చేస్తారా? కేంద్ర ప్రభుత్వం అస్సలు ఛాన్స్ ఇవ్వట్లేదు. ఈ మొత్తం ఎపిసోడ్ లో సామాన్యులకు ఇబ్బందులు వస్తున్నాయని, కోవర్టులని, మరొకటని సమస్యలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. దీంతో ఏ ప్రజల కోసమైతే అడవుల బాట పట్టారో ఇప్పుడు జనంలోనే ఉండి ప్రజాపోరాటాలు చేయాలన్న నిర్ణయానికి మావోలు వచ్చారా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ మావోయిస్టులు నిజంగానే తుపాకులు వదిలి జనజీవన స్రవంతిలోకి వస్తే వెనుకబడిన ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందంటున్నారు. నిజానికి కేంద్రం ప్రభుత్వం మావోయిస్టులతో అసలు చర్చలే లేవంటోంది. అయితే లొంగిపోవడం, లేదంటే ఎన్ కౌంటర్ అవడం రెండే ఆప్షన్లు ఇచ్చింది. సో నెల రోజులు కాల్పుల విరమణ కొనసాగుతుందా లేదా అన్నది కూడా పెద్ద డౌటే. తెలంగాణ, ఏపీ, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర ఇలా రెడ్ కారిడార్ ఏరియాల్లో అగ్రనేతలంతా ఒక్కొక్కరుగా వచ్చి డీజీపీలు, ఐజీలు ఇలా పోలీస్ ఆఫీసర్ల ముందు లొంగిపోతున్నారు. ఇటీవలే తెలంగాణలో డీజీపీ ముందు సుజాతక్క సరెండర్ అయ్యారు. మావోలకు బలగాలపై తిరగబడే పరిస్థితి ఉందా? సో కేంద్ర ప్రభుత్వం సిగ్నల్స్ ప్రకారం చూస్తే మావోయిస్టులు సాయుధ పోరాటాన్ని వదులుకోవడమే మార్గంగా కనిపిస్తోంది. బలగాలపై తిరగబడే పరిస్థితి అసలే లేదు. సామాజిక సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా పోరాటాలే చేయడం మార్గం ఉంది. సో ఫైనల్ గా మావోయిస్టు ఉద్యమంలో బిగ్ ట్విస్ట్ వచ్చినట్లైంది. ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ తో కథ మారిపోతోంది. పెద్ద ఎత్తున సరెండర్లు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 600 మంది వరకు మావోయిస్టులు అరెస్ట్ అవడం లేదంటే లొంగిపోవడం జరిగాయి. గత 16 నెలల్లో 1600 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు. సిపిఐ మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ పూర్తి సరెండర్‌కు రెడీ అని ప్రకటించడం వెనుక పెద్ద కారణాలే ఉన్నాయి. ఈ ఏడాది 192 మంది ఎన్ కౌంటర్ అయ్యారు. గత 9 నెలల్లో 210 మంది, గత 15 నెలల్లో 400 మంది హతమయ్యారు. 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ ప్రారంభమైన తర్వాత మావోయిస్టులు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. ఎందుకంటే సైనిక బలగాలు డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లక్ష మంది పారా-మిలిటరీ బలగాలతో హైటెక్ ఆపరేషన్లు చేస్తున్నాయి. దీంతో మావోయిస్టులు ఎక్కడా తలదాచుకోలేపోతున్నారు. వారి జాడను ఈజీగా పసిగట్టేస్తున్నాయి. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో 31 మంది హతం. 2025 మేలో ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. సో ఇప్పుడు కాల్పుల విరమణ, అలాగే చర్చలు అంటూ మావోలు ప్రతిపాదన పెట్టడం వెనుక భారీ వ్యూహమే ఉందంటున్నారు. ఒక నెల రోజులు ఆపరేషన్ కగార్ ఆగితే.. రీ గ్రూప్ అవ్వొచ్చని, బలపడేలా రిక్రూట్ చేసుకోవడం, అడవుల్లో కాకుండా జనంలో కలిసి తిరగడం ఇలాంటి నయా స్ట్రాటజీల కోసం వ్యవహారం నడుపుతున్నారా అన్నది కూడా డౌట్ ఫుల్ గా మారుతోంది. ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం 40 వేల చదరపు కిలోమీటర్ల నుంచి 18 జిల్లాలకు తగ్గింది. అగ్రనాయకత్వం ఎన్ కౌంటర్ అయింది. ఉమ్మడి ఏపీ ఉన్నప్పుడు మావోలతో చర్చలు జరిగాయి. అయితే అవి విఫలమయ్యాయి. ఆ టైంలో మావోయిస్టులు అఫీషియల్ గా రీగ్రూప్ అయ్యారు. దీంతో కేంద్రం చర్చలకు నో అన్న పాలసీతో ఉంది. సో రెడ్ కారిడార్ అంటే ఛత్తీస్‌గడ్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్రలోని అడవి ప్రాంతాల్లో ఇక వైట్ ఫ్లాగ్ ఎగరేయడం ఖాయంగానే కనిపిస్తోంది. ఎండ్‌గేమ్‌కు టైం చాలా దగ్గర పడింది

# నైపుణ్యానిదే భవిత

చాన్నాళ్ల క్రితం 'మీ పిల్లల్ని ఏం చదివిద్దామనుకుంటున్నార'ని తల్లిదండ్రుల్ని అడిగితే వైద్య విద్యనో, సాంకేతిక విద్యనో సమాధానంగా వచ్చేది. 90వ దశకానికల్లా సాంకేతిక విద్యే తారక మంత్రమైంది. పట్టా రావటానికి ముందే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఖాయమయ్యేది మరి. ఇప్పుడంతా తారుమారైంది. సాంకేతిక విద్య కిక్కిరిసి అవకాశాలు అంతంత మాత్రం అయ్యాయి. చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాలగురించి అడగటం మొదలైంది. ప్రస్తుతం కృత్రిమ మేధ(ఏఐ)లో నైపుణ్యం ఏమిటన్నదే ప్రధాన ప్రశ్నగా మారింది. దశాబ్దం క్రితం నైపుణ్యాల విషయంలో మన సాంకేతిక పట్టభద్రులు వెనకబడి ఉన్న మాట వాస్తవమే అయినా ఇప్పుడంతా మారిందని తాజాగా విడుదలైన 'ఇండియా స్కిల్స్ నివేదిక 2025' చెబుతోంది. దాని ప్రకారం 54.8 శాతం మంది పట్టభద్రులు ఉద్యోగార్హులు. చూడటానికి ఇది ఎక్కువేం కాదన్న అభిప్రాయం కలగొచ్చు. కానీ పదేళ్ల క్రితంతో పోలిస్తే ఇది 20 పాయింట్లు అధికం. గతేడాదితో పోల్చినా మూడు పాయింట్లు అధికం. విద్యారంగానికీ, పారిశ్రామిక రంగానికీ అనుసంధానం పెరగటం వల్ల ఇదంతా సాధ్యమైందని ఆ నివేదిక అంటున్నది. ముఖ్యంగాఇంటర్న్‌షిప్‌లు విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాలనిచ్చి వారిని ఉద్యోగాలకుసంసిద్ధం చేస్తున్నాయని చెబుతోంది. కానీ ప్రభుత్వాలు విద్యకు ఇవ్వాల్సినంత ప్రాముఖ్యత ఇస్తున్నాయా? ఫీజు రీయింబర్స్‌మెంటువంటి పథకాలను పకడ్బందీగా అమలు చేసి పేద పిల్లలకు సాంకేతిక విద్య అందుబాటులోకి తెస్తున్నాయా? మన సాంకేతిక విద్యారంగం ప్రపంచ శ్రేణితో పోటీ పడాలంటే మరింత వేగంగా కదలాల్సి ఉంటుంది. అందులో అన్ని వర్గాల భాగస్వామ్యం పెంచాల్సి ఉంది. ఈమధ్యే విడుదలైన నాల్‌స్కేప్ సంస్థ నివేదిక 2028 నాటికి తయారీ రంగ పరిశ్రమలో సాంకేతిక నైపుణ్య లేమి వల్ల ప్రపంచ వ్యాప్తంగా 24 లక్షల ఉద్యోగాలు ఖాళీగా మిగిలిపోతాయని తెలిపింది. దీన్ని సరిదిద్దకపోతే 2030 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక నష్టం తప్పదని హెచ్చరించింది. తయారీ రంగంలో అత్యధిక పరిశ్రమలు ఉద్యోగార్థుల చదువుతోపాటు వారికున్న భిన్న రకాల నైపుణ్యాలేమిటని చూస్తున్నాయి. ముఖ్యంగా ఏఐ ఆధారిత సామర్థ్యాలు, సీఎన్‌సీ ఆపరేషన్స్, ఆటోమేషన్ సిస్టమ్స్



ఇంటెగ్రేషన్, డేటా ఎనలిటిక్స్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీస్, హ్యూమన్%-%మెషీన్ ఇంటర్‌ఫేస్ డిజైన్ వగైరాలకు అపారమైన డిమాండ్ ఏర్పడబోతోంది. సాఫ్ట్‌వేర్ రంగంలో క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్ వగైరాలు అవసరమవుతాయి. సిబ్బందికుండే నైపుణ్యాలే విజయానికి బాటలు వేస్తాయి గనుక ఎంపికలో వాటినే ప్రధానంగా చూస్తామని 94 శాతం సంస్థలంటున్నాయి. అవసరాలకు అనుగుణంగా తగిన నైపుణ్యాలను పెంపొందించుకునే వారికే, ప్రపంచ స్థాయిలో పోటీపడగల వారికే ఏ పరిశ్రమల్లోనైనా ఉద్యోగాలు భద్రంగా ఉంటాయన్నది ఆ నివేదిక సారాంశం. కానీ మన సాంకేతిక విద్య ఈ స్థాయికి చేరుకుందా... విద్యాసంస్థలు ఇందుకనుగుణమైన సాంకేతికతను విద్యార్థులకు సమర్థంగా అందించగలుగుతున్నాయా అనే సందేహాలున్నాయి. మన దేశానికుండే ప్రత్యేకతేమంటే ప్రస్తుతం ఇక్కడ పనిచేయగలిగిన సత్తా గల (15%-%64 యేళ్ల మధ్య) జనాభా 99 కోట్ల 47 లక్షలకు చేరుకుంది. ఇది చైనాకన్నాఅధికం. 2030 వరకూ ఏడాదికి కోటి మందికి పైగా దీనికి జమ అవుతారు. భిన్నరంగాల్లో మెరుపు వేగంతో దూసుకొస్తున్న ఏఐకి సంబంధించిన బహుముఖ నైపుణ్యాలను ఒడిసిపట్టుకోవటంలో వెనకబడితే వీరందరికీ మెరుగైన ఉద్యోగాల కల్పన అసాధ్యమవుతుంది. ఐటీ, ఆరోగ్య రంగం, హరిత ఇంధన రంగం వగైరాల ద్వారా2030 నాటికి ప్రపంచ ఆర్థిక రంగానికి 50,000 కోట్ల డాలర్ల అదనపు సంపద జమవుతుందని అంచనా. ఈ సంపదలో మన వాటా చెప్పుకోదగ్గ స్థాయిలో ఉండాలంటే మెరికల్లాంటి నిపుణుల సైన్యం తయారు కావాలి. సాంకేతిక కళాశాలల తీరుతెన్నుల్నిసంపూర్ణంగా మార్చాలి. నిరుపేద గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి. ఊకదంపుడు ఉపన్యాసాలు కాదు, ప్రభుత్వాలు ఫీజురీయింబర్స్‌మెంట్ వంటివిసక్రమంగా అమలు చేయాలి. అప్పుడే అన్ని వర్గాల పిల్లలూ ఈ అభివృద్ధిలో భాగస్వాములవుతారు.

## విదేశాల్లో హిందూ, ముస్లింల ఐక్యత

# పాలకులకు ఒక పాఠం!

అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాలలో సాగే జాత్యహంకార శక్తుల ఆందోళనలు మన దేశ హిందువులకు ఓ గుణపాఠం. విదేశాల్లో వలస జీవుల పట్ల నిరసన ఆందోళనల పరిణామాల నేపథ్యంలో న్యూయార్క్‌లో హిందూ ముస్లిం ఐక్యత న్యూఢిల్లీకి ఆదర్శం. లండన్‌లో భుజం కలిపిన హిందూ, ముస్లిం, సిక్కు ఐక్యత భారత్‌కి ఆదర్శం. ఈ ఐక్యత మన పాలకులకు సరికొత్త గుణపాఠం కావాలి.. ఈ అంశం ఆధారం చేసుకొని మత సమైక్యతకై ప్రత్యేకంగా కృషి చేద్దాం. కొందరు లోతైన అవగాహనతో శాస్త్రీయ విశ్లేషణలు చేస్తున్నారు. వారు చాలా అభినందనీయ కృషిని సాగిస్తున్నారు. ఈ దేశ మట్టిలో పుట్టి, ఈ మట్టిలో పెరిగి, మట్టిలో కలిసిపోయే మనుషులు కొన్ని శతాబ్దాల క్రితం ముస్లిం మతంలో చేరి అనుసరిస్తున్నారు. అనేక శతాబ్దాల తర్వాత ఆధునిక యుగంలో ముస్లింలపై కక్ష గట్టి 'గో టూ పాకిస్తాన్ లేదా కబరిస్తాన్' అనే దుస్థితిని హిందుత్వ సంస్థలు కల్పిస్తున్నాయి. అది ప్రైవేటు మతతత్వ సంస్థల పని అనుకుంటే రిపబ్లిక్ రాజ్యాంగాన్ని పరిరక్షణ చేసే బాధ్యత గల మోడీ ప్రభుత్వం కూడా చేసేది అంత కంటే భిన్నంగా ఏమి లేదు. ముస్లిం మతం పట్ల పక్షపాతంతో ఎన్‌ఆర్‌సి చట్టం తేవడం ఓ నిదర్శనం. ముస్లింల పట్ల ప్రత్యేకంగా మోడీ సర్కార్ వెలివేత వైఖరి చేపట్టింది. గో బ్యాక్ ఆసియన్స్, గో బ్యాక్ ఆఫ్రికన్స్, గో బ్యాక్ లాటిన్ అమెరికన్స్ ఇవీ స్థానికుల నినాదాలు.. అమెరికా నుంచి బ్రిటన్ వరకు ఎవరూ ఫలానా ముస్లిం మతస్తులు, ఫలానా హిందూ మతస్తులు, ఫలానా సిక్కు లేదా బౌద్ధ మతస్తులు 'గో బ్యాక్' అనడం లేదు. అదే సమయంలో అమెరికా, బ్రిటన్‌లలో మరో కొత్త పరిణామం కూడా జరుగుతోంది. వలస జీవులు కూడా క్రమంగా ఏకమై 'మీ దేశ ఆర్థిక వ్యవస్థల వృద్ధిలో మా శ్రమశక్తి పాత్ర కూడా వుంది, మమ్మల్ని ఎలా గో బ్యాక్ అంటారని ప్రశ్నిస్తూ రోడ్డెక్కుతున్నారు'. చాలా విచిత్ర విషయం ఏమంటే, లండన్ కౌంటర్ ర్యాలీలో హిందువులు, ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు భుజం కలిపి ప్లకార్డులు ధరించి పాల్గొనడం! అక్కడ మత సామరస్యం, సమైక్యత వెల్లివిరియడం విశేషాల్లో కెల్లా విశేషం! ఉదాహరణకు యూకేలో ఇరవై లక్షల మంది ఇండియన్ ఇమ్మిగ్రెంట్స్, పదిహేను లక్షల మంది పాకి స్తాన్ ఇమ్మి గ్రెంట్స్ భుజం కలిపి తమ భద్రత కోసం ఐక్యం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మరో చేదు నిజం కూడా చెప్పాల్సిన సందర్భమిది. పొట్టచేత పట్టుకొని వెళ్లిన శ్రమజీవులకు ఏ విదేశంలోనైనా కష్టాలు తప్పదు. గల్ఫ్ దేశాలు కూడా అతీతం కాదు. కా నీ యూఎస్, కెనడా, యూకే, ఐర్లాండ్, ఆస్ట్రేలియా వంటి చోట్ల నేటివ్స్‌ని రెచ్చగొట్టి 'వలస జీవులు గో బ్యాక్' ప్రదర్శనలను చేపట్టే జాత్యహంకార సంస్థలు గల్ఫ్ దేశాల్లో లేకపోవడం గమనార్హం! అవన్నీ ముస్లిం దేశాలే! ఆ గల్ఫ్ వెళ్లిన భారతదేశ హిందువులకు స్థానిక ముస్లిం సంస్థల నుండి ఇలాంటి దుస్థితి ఎదురు కాలేదు. మన దేశ హిందువులకు తాజా పరిణామాలు నేర్పే పాఠం ఒకటే! అదే మత సామరస్య త, సమైక్యత అవసరం అనేది. మత భావోద్వేగాలు ఆయా



మతావలంబీకుల మనస్సులను ఆవహించిన నిర్దిష్ట సమయాల్లో మత సామర స్యం, సమైక్యతల గూర్చి నూరు బోధనలు చేసినా, వేల ప్ర సంగాలు చేసినా మెదళ్లకు ఎక్కవు. కానీ తమ జీవనాధారాన్ని మత, ప్రాంత, జాతిపర విద్వేషాలు దెబ్బతీసే నిర్దిష్ట సమయాలలో అర్థం చేసుకుంటారు. కీడులో మేలులా నేడు అట్టి సువర్ణావకాశాన్ని చరిత్ర అందించింది. ఈ క్యాచింగ్ పాయింట్‌ని ఆధారం చేసుకొని మన దేశ హిందూమత సోదరీ, సోదరుల మనస్సుల్లో ఓపికగా మత సమైక్యత స్ఫూర్తి నింపి మేల్కొలిపే అవకాశం లభించింది. ఇది లౌకిక, వామపక్ష, విప్లవ, ప్రజాతంత్ర సంస్థలు, శక్తుల బాధ్యత! అవి తమ బాధ్యత నిర్వహిస్తాయని ఆశిద్దాం. అమెరికా, గ్రేట్ బ్రిటన్, ఆస్ట్రేలియా, ఐర్లాండ్ వంటి అతి పెద్ద, చిన్న దేశాల్లోనూ భారతీయులపై దాడి చేసి హత్య చేయడం, కత్తులతో నరకడం, ఆన్ లైన్ రేసిజంలో కూడా భారతీయులను టార్గెట్ చేయడం వంటి ఘటనలు వరుసగా జరుగుతుండాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఈ ఘటనలు కేవలం వ్యక్తిగత దాడులు కాదు, విస్తృతమైన రేసిజం, ఆర్థిక ఒత్తిడి, రాజకీయ వాతావరణం వల్ల జరుగుతున్నాయి. పాశ్చాత్య దేశాల్లో భారతీయులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో, స్థానికుల్లో 'జాబ్స్ దొంగలు' అనే భావన పెరిగింది. పాశ్చాత్య దేశాల్లో ఉద్యోగాలు తగ్గుతున్నాయి, ఇన్‌ఫ్లేషన్ పెరిగింది. భారతీయులు ఐటీ, హెల్త్‌కేర్ రంగాల్లో డామినేట్ చేస్తున్నారు కాబట్టి, అక్కడి స్థానికులు మనల్ని అలా భావిస్తున్నారు. ఈ శత్రుత్వం ప్రభావాలు భయంకరం. భారతీయ విద్యార్థులు, వర్కర్లు భయపడుతున్నారు. 2025లో అమెరి కా, కెనడాలో మనపై దాడులు గత 4 ఏండ్లతో పోలిస్తే ఎక్కువగా నమోదయ్యాయి. యూరప్‌లో ఫార్-రైట్ పార్టీలు శక్తివంతమవుతున్నాయి. ఇవి బలపడే కొద్దీ స్థానికులకు, వలస వచ్చిన వారికి మధ్య ఘర్షణ మరింతగా పెరిగే ప్రభావం ఉంది. వలసపోయిన వారిలో ఐక్యతా బంధాలు పెరగడం ఉమ్మడిగా నిరసనలకు చేపట్టడమే ఈ సమస్యకు పరిష్కారమవుతుంది.

# ముస్లింల సంక్షేమం గురించి రాజ్యాంగపరంగా కల్పించిన వారి హక్కుల గురించి ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు

**చంద్రబాబు కృషి తోనే జేపీసీ దృష్టికి వక్ఫ్ చట్ట సవరణలు**

**వైసీపీ నాయకుల మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి**

**గాజుల ఖాదర్ భాష.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు**



**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి రిపోర్టర్ రాణా ప్రతాప్** మైనార్టీల సంక్షేమంకోసంపాటుపడుతున్నఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. పాత రాయచోటి దర్గా బయట ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూవక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పును ముస్లింలందరూ స్వాగతిస్తున్నట్లు గాజుల ఖాదర్బాషా తెలిపారు గతంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వక్ఫ్ చట్టం సవరణలపై ముస్లిం వర్గాలలో అనేక రకాలుగా ఆందోళనలకు గురి అయ్యారని ముస్లిం ల మనోభావాలను దెబ్బతీయకూడదని వారి మనోభావాలకు అనుగుణంగా వక్ఫ్ చట్టంను జేపీసీ దృష్టికి వెళ్లేలా చంద్రబాబు నాయుడు గారు కృషి చేశారని గాజుల ఖాదర్ బాషా తెలిపారు అప్పుడు జేపీసీ కొన్ని అసమంజస సవరణలను తొలగించగా నేడు సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పులో మిగిలిన అసమంజస సవరణలపై స్టే విధించడం జరిగిందని తెలిపారు వక్ఫ్ చట్ట సవరణలు అమలుపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పును వెల్లడించి రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను కాపాడి తన ఔన్నత్యాన్ని చాటి చెప్పడంతో ప్రజల విశ్వాసాన్ని గెలిచిందన్నారు వివాదాస్పద ఆస్తిని కలెక్టర్ విచారణ చేసి అనుమతిస్తే తప్ప అది వక్ఫ్ ఆస్తిగా పరిగణించబడదన్న సవరణ ఐదేళ్లుగా ఇస్లాం పాటిస్తున్న వ్యక్తి మాత్రమే వక్ఫ్ కి దానం చేయగలడు అనే సవరణపై స్టే విధించడం జరిగిందని తెలిపారుసెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్లో ముస్లి మేతర సభ్యులు నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదని అలాగే రాష్ట్రవక్ఫ్ బోర్డ్ లలో ముస్లిమేతర సభ్యులు ముగ్గురు కంటి ఎక్కువఉండకూడదని వీలైనంతవరకు ముస్లింనే రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ గా నియమించాలని సుప్రీంకోర్టు చెప్పిందని ఖాదర్ బాషా తెలిపారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు గతంలో వైసీపీ ప్రభుత్వం మాయమాటలతో ముస్లింలకు అన్ని రకాలుగా మోసం చేసిందని తీవ్రంగా దుయ్యబట్టారు అప్పుడు ఇప్పుడు ఎప్పుడు కూడా ముస్లింల అభివృద్ధి గురించి దేశంలో ఎవరైనా ఆలోచిస్తున్నారంటే ఆ ముఖ్యమంత్రి కేవలం చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని గాజుల ఖాదర్ బాషా తెలిపారు కొంతమంది వైసీపీ నాయకులు పదేపదే జగన్మోహన్ రెడ్డి గారి వల్లే సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉండాద ని తెలిపారు వారి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని చెప్పారు కేవలం చంద్రబాబు నాయుడు గారి యొక్క దూర దృష్టితోనే జేపీసీ దృష్టికి వెళ్లడం వల్ల వక్ఫ్ చట్టం విషయంలో మనకు న్యాయం జరిగిందని తెలిపారుఇకనైనా వైసిపి నాయకులు సంకలు గుద్దుకోకుండా ఏదో తామే చేశామని తాము వ్యతిరేకంగా ఉన్నందుకే జరిగిందని చెప్పడం సబబు కాదని తెలిపారు వారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును క్షుణ్ణంగాచదివి తెలుసుకోవాలని హితవు పలికారు.

# విద్య తో పాటు విలువలు పెంపొందించుకోవాలి:





**కుందుర్పి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు గురుకుల ప్రవేశ పరీక్ష కు స్టడీ మెటీరియల్స్ వితరణ**

**గుంతకల్లు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**విద్యార్థులు విద్య తో పాటు విలువలు పెంపొందిం చుకోవాలని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న తెలిపారు. కుందుర్పి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలు టి. వరలక్ష్మి అధ్యక్షుతన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారులు డి.లక్మిదేవి మరియు హెచ్ ఎన్.తిప్పేస్వామి,పాఠశాల కాంప్లెక్స్ ఛైర్మన్ గోపిచంద్ (ప్రధానోపాధ్యాయుడు )హాజరయ్యారు.ముప్పై మంది విద్యార్థులకు జయన్న గురుకుల ప్రవేశ పరీక్ష పుస్తకాలు డొనేట్ చేశారు. ముఖ్య అతిథులు తిప్పేస్వామి మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా అమూల్య మైనది.ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ఆ లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. అదేవిధంగా జయన్న చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గురించి మాట్లాడుతూ చాలా మంది పేద మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూ ముందుకు వెళుతూ ఇలా సేవ చేయడం చాలా గొప్ప విషయం కొనియాడారు. మండల విద్యాదికారి డి.లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో మెలుగుతూ ఉన్నత స్థాయి కి చేరుకోవాలని సూచించారు. జయన్న మాట్లాడుతూ ఎవరైతే విద్యార్థి దశ నుంచే కష్టపడి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుటారో వారు విజేతగా నిలుస్తారు.ఐదవ తరగతి లో గురుకుల పాఠశా ల ప్రవేశ పరీక్ష లో అత్యధిక మార్కులు సంపాందించి మీ తల్లి తండ్రులు కు ఉపాధ్యా యులు కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.తన సొంత మండలం లో సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప వరంగా భావిస్తున్నానని భవిష్యత్తులో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతాను అని జయన్న చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యా యురాలు,అధ్యాపకులు జయన్న ను ఘనంగా సన్మానించి మేము అడిగిన వెంటనే స్పందించి మా పాఠశాల కు పుస్తకాలు వితరణ చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, శివలింగప్ప (మాజీ సర్పంచ్), మల్లిఖార్జున (వెటర్నరీ ఆఫీసర్),జె.సురేష్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటాలకు సిద్ధంగా కావాలి







**సీపీఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్**

**రాయచోటిసెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిపిఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ అన్నారు. రాయచోటి స్థానిక పార్టీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అధ్యక్షతన జరిగింది అంతకుముందు స్థానిక బస్టాండ్ సర్కిల్లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జండా ఆవిష్కరణ చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల వివక్ష చూపడం తగదన్నారు గతంలో కార్మికులు పోరాడి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారని ఆయన గుర్తు చేశారు కూటమి ప్రభుత్వానికి కార్పొరేట్ ల లాభాలే తప్ప కార్మికుల సంక్షేమం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనీ, అందుకే పనిగంటలు పెంచుతూ నిబంధనలు ప్రవేశపెడుతోందని విమర్శించారు 8 గంటల పని దినాలు కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య రమణ వెంకటేష్ రఘునాథ నాయుడు సుబ్బయ్య మహిళా సంఘం నాయకురాలు ఎం సుజాత ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి తుమ్మల లవకుమార్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు

## కన్యకా పరమేశ్వరి నవరాత్రి ఉత్సవాలు పామిడి లో...





**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...**ఈనెల 22వతేది సోమవారం నుండీ వచ్చే నెల 2వతేది గురువారం వరకు పామిడి శ్రీమత్ వాసవి కన్యకా ప్రరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆర్య వైశ్య సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. రోజు అమ్మవారికి ఒక అలంకారం, రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉదయం 11గంటలకు, రాత్రి 8.30గంటలకు పూజలు ఉంటాయని తెలిపారు. 22న బాల త్రిపురసుందరి,23న అన్నపూర్ణ, 24న గాయత్రి దేవి 25న కాత్యాయనీ దేవి, 26న లలిత త్రిపుర సుందరి దేవి, 27న ధనలక్ష్మి, 28న గరుడ వాహన సేవ 29న సరస్వతి 30న మహిషసుర మర్థిని, అక్టోబర్ 1న రాజరాజేశ్వరి అలంకరణ తో అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తారు. రెండున ఉదయం హెూమం సాయంత్రం 7గంటలకు విజయలక్ష్మి అలంకరణ తో కేరళ డ్రమ్ము వాయుధ్యాలు, చెక్క భజనలతో గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు

## అన్ని పథకాలు పారదర్శకంగానే రేషన్ స్మార్ట్ కార్డు లతో స్మార్ట్ పరిపాలన

**స్మార్ట్ కార్డులను అందజేసిన చమర్తి**


**అందరి సంక్షేమం ప్రభుత్వ బాధ్యత**

**రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు.**



**రాజంపేట సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అందరి సంక్షేమ ప్రభుత్వ బాధ్యత అని, అందుకే ప్రతి రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చి ప్రభుత్వం ప్రజాసేవలో స్మార్ట్ గా ఆలోచిస్తుందని రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఆదివారం నూనెవారిపల్లి లో రేషన్ దుకాణం వద్ద ప్రజలకు స్మార్ట్ కార్లు అందజేశారు.ప్రభుత్వం ప్రతి వ్యవస్థను సరైన దిశలో నడిపిస్తోందని,త్వరలో రాష్ట్రంలో అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట మండల రెవెన్యూ అధికారి పీర్ మున్నిస్సా, పలువురు అధికారులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ప్రజలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## నేటి నుండి ప్రారంభం కానున్న శ్రీ విజయదుర్గాదేవి దసరా మహెూత్సవాలు



🙏ఓం శ్రీ విజయదుర్గాదేవియే నమః🙏
ఈరోజు ఉదయం అమ్మవారి అలంకారము
శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి దేవస్థానం కడప

**వైయస్ఆర్ కడప జిల్లాసెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** కడప శ్రీ విజయదుర్గాదేవి ఆలయం శరన్నవరాత్రి (దసరా ) సందర్భంగా సర్వాంగ సుందరంగా ముస్తాబైంది మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో,రంగు రంగుల ముగ్గులతో ఆలయాన్ని అలంకరించారు దసరా ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ వ్యవస్థాపకులు శ్రీ మల్లికార్జున రావు గారు, ఆలయ నిర్వాహకులు శ్రీ దుర్గాప్రసాద్ గారు తెలియచేశారు. ఉత్సవాలలో భాగంగా నేడు అమ్మవారికి విశేషంగా తెల్లవారుజామున 9 పవిత్ర నదీజలాలను నింపిన విశేష కళాశాలతో నవ కలశస్నపనం నిర్వహిస్తామని అనంతరం యగశాలలో శ్రీ విజయదుర్గ చండీహెూమలు వేదపండితులు శ్రీ రాయపద్ది. సుబ్బరామశర్మ గారి ఆధ్వర్యంలో ప్రారంభం కానున్నాయని అలాగే శ్రీచక్రమండపంలో నవావరణ శ్రీచక్రార్చనలు వుంటాయని వారు తెలియచేసారు. అనంతరం సాయంత్రం 6.30 నిలకు శ్రీ విజయదుర్గాదేవి మొదటి రోజున "శైలపుత్రి" దేవిగా దర్శనం ఇవ్వనున్నారు, అనంతరం రాత్రి 8 గలకు శ్రీ విజయదుర్గా మల్లికార్జునులు ఆలయం చుట్టూ ఆలయ ప్రదక్షిణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, కావున భక్తులు శ్రీ విజయదుర్గాదేవిని దర్శించుకొని తరించగలరని ఆలయ వ్యవస్థాపకులు శ్రీ మల్లికార్జున రావు గారు , ఆలయ నిర్వాహకులు శ్రీ దుర్గాప్రసాద్ గారు తెలియజేసారు.

## లోటస్ పాండ్ లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు.



**వై.యస్.షర్మిల రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్రెడ్డి**

**వైయస్ ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** పులివెందులలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పని చేయాలని పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి చెప్పారు. ఆదివారం హైదరాబాద్ లోని లోటస్ ఫండ్ లో ఉన్న పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డిని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి కలిశారు. అలాగే పులివెందుల సమస్యలపై, కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై ధ్రువకుమార్ రెడ్డితో షర్మిలా రెడ్డి గారు చర్చించారు. కూటమి ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని చెప్పారు. మరింత గట్టిగా పోరాటం చేసి కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అకర్షణ అయ్యే విధంగా ప్రజల పక్షాన నిలపడి సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని అన్నారు. ప్రస్తుతం ప్రజా సమస్యలపై చేసే పోరాటం మరింతగా ఉదృతం కాంగ్రెస్ పార్టీ తరపున చేయాలని సూచించారు. ఎఐసిసి పిలుపు మేరకు ఓట్ చోరి కార్యక్రమానికి సంబంధించి పులివెందుల నియోజకవర్గంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలని కోరారు. రాహుల్ గాంధీకి మద్దతుగా ఓటు చోరి కార్యక్రమం జిల్లాలో కూడ జరిగే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారందరిని కలుపుకొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీశ్రీశ్రీ పొన్నవోలు గంగమ్మ తల్లిని దర్శించుకున్న రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి




**రాజంపేట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** నేడు ఆదివారం సిద్ధవటం మండలంలో పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు సిద్ధవటం మండలం పొన్నవోలు కొత్తపల్లి గ్రామపంచాయతీ దసరా మహోత్సవాల సందర్భంగా అక్కడకు చేరుకుని ఆయనకు గ్రామస్తులు దారి పొడవున చమర్తిపై పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేలుస్తూ వారికి ఘన స్వాగతం పలికి దుశ్శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం దేవాలయం దగ్గరకు చేరుకుని శ్రీ శ్రీ పొన్నవోలు గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించిన రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు గారు.చమర్తి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గంగమ్మ తల్లి ఆశీస్సులు మరియు ఆరోగ్య ఆశీస్సులు ఉండాలని ప్రత్యేకంగా పాడిపంటలు బాగా పండాలని ఆయన గంగమ్మ తల్లిని ప్రార్థించారు. అక్కడే తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు జగదీష్ కుమార్ రెడ్డి ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లతో కలిసి చమర్తి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీహెచ్ఈఎల్ హైదరాబాద్ బస్సు,ఇక పై శ్రీరాంపురం మరియు ముచ్చినపల్లి మీదుగా ప్రయాణం



ప్రజల హైదరాబాద్ ప్రయాణ సౌకర్యానికి ఇది ఎంతో ఉపయోగకరం!
తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి హర్షం!




**జి.కొండూరు:(సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, మరి కొంతమంది నాయకులు కలిసి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ,శ్రీరాంపురం, ముచ్చిన పల్లి మీదుగా బీహెచ్ఈఎల్ బస్సు కోసం కృషి చేసిన శాసనసభ్యులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చేసిన కృషి అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా నే ముప్పిడి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ, ఇక, బీహెచ్ఈఎల్ హైదరాబాద్ బస్సు, మరో సర్వీసును కూడా రెడ్డిగూడెం మీదుగా నడపాలని కోరుతూ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, ఆర్టీసీ సిఎండికి, చైర్మన్ లకు,రాసిన లేఖ నూజివీడు ఆర్టీసీ డిఎం కి సమర్పించగా, ఈ సమస్యకు ఆర్టీసీ డిఎం ఈ విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించారన్నారు.ఈ సందర్భంగానే పిఏసిఎస్ చైర్మన్ నాదెళ్ల చెన్నకేశవరావు ,సర్పంచ్ శ్రీనివాసరావు, మాట్లాడుతూ "ప్రజల హైదరాబాద్ ప్రయాణ సౌకర్యానికి ఇది ఎంతో ఉపయోగకరం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కు, ఆర్టీసీ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# విజయదశమి ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన మైలవరం ఎమ్మెల్యే వసంత





**జి.కొండూరు:(సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆదివారం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పవిత్ర సంగమం వద్ద 'విజయనర్తనం' పేరుతో విజయదశమి ఉత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగానే ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద విజయదశమి ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే వసంత పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా దసరా సాంస్కృతిక, ఆధ్యాత్మిక మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే 2014 నుంచి 2019 వరకు పవిత్ర సంగమంలో ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, నదుల కలయిక వద్ద నిత్యహరతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దీని గురించి ఎన్నో సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదనీ మళ్ళీ తాజాగా ఇదే విషయాన్ని కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. విజయనర్తకి ఉత్సవాల నేపథ్యంలో 11 రోజుల పాటు ఇక్కడ నిత్యహరతులు ఇవ్వాలని ప్రతిపాదనలు చేసినట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.పవిత్ర సంగమానికి పూర్వ వైభవం తెచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు వెంకటేశ్వరరావు మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:(సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆదివారం జి.కొండూరు మండలం కందులపాడు శివారు చేగిరెడ్డిపాడు గ్రామానికి చెందిన ప్రముఖులు, మాజీ సర్పంచి, సొసైటీ మాజీ అధ్యక్షులు నెల్లూరు వెంకటేశ్వరరావు (92) ఈ నెల 9న మృతి చెందగా,ఆయన సంస్మరణ కార్యక్రమం సందర్భంగా చేగిరెడ్డిపాడులోని వారి నివాసానికి విచ్చేసి నెల్లూరు వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీడీపీ నాయకులు నెల్లూరు లీలా శ్రీనివాసరావును,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు వేగవంతం చేయాలి

ఇంచార్జి జేసీ గంగాధర్ గౌడ



**బాపట్ల సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈ నెల 26 నుండి 28 వరకు జరగనున్న సూర్యలంక బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడు సూచించారు. ఆదివారం ఉదయం బీచ్‌లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వివిధ శాఖలకు పనులు కేటాయించినట్టు తెలిపారు. కేటాయించిన పనులను సమయానుసారం పూర్తి చేయాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులకు ఆదేశించారు.ఈ పరిశీలనలో డిపిఒ ప్రభాకరరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, ఆర్డీఓలు గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి చంద్రశేఖర్ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలించి న కలెక్టర్, ఎమ్మెల్యే



**బాపట్ల సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈ నెల 26 నుండి 28 వరకు జరగనున్న సూర్యలంక బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశిన నరేంద్ర వర్మ రాజు ఆదివారం పరిశీలించారు.అధిక సంఖ్యలో ప్రజలు, పర్యాటకులు రానున్నందున వారి రాకపోకలకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలను ఏర్పాటుచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ జి. రామాంజనేయులు, ఆర్డీవో పి. గ్లోరియా, తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఎల్ ఓ సి లను అందజేసిన ఎమ్మెల్యే వసంత

**పలువురు లబ్ధిదారులకు తక్షణ ఆర్థిక సాయం!**



**జి.కొండూరు:(సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదివారం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మైలవరం నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ఎల్.ఓ.సిలను అందజేశారు.విజయవాడ రూరల్ మండలంలోని జక్కంపూడి గ్రామానికి చెందిన సూరి మల్లిఖార్జునకు రూ.1.50 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన బొమ్ము గోపికి రూ.70 వేలు, జక్కంపూడికి చెందిన గద్దె వెంకటరమణకు రూ.1.25 లక్షలు, జి.కొండూరుకు చెందిన మాదు హుస్సేన్ కు రూ.1.25 లక్షలు, రెడ్డిగూడెంకు చెందిన కొండపల్లి నాగకుమారి రూ.1.75 లక్షలు, పైడూరుపాడుకు చెందిన రూతల విజయమ్మకు రూ.2లక్షలు లబ్ధిదారులకు ఎమ్మెల్యే వసంత అందజేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం రాపాక గ్రామంలో టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ శశిధర్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామస్తులు సుమారు 250 మంది పాల్గొని శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జనరల్ మెడిషన్ డాక్టర్ శశిధర్ (ఎం.డి ),డాక్టర్ చిన్నమన్నాయుడు (కాజ్యువాలిటీ మెడికల్ ఆఫీసర్ ) బీపీ ,షుగర్ , ఒళ్ళు నొప్పులు,గుండె సంబంధిత వ్యాధులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు అందజేశారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, వైద్య సిబ్బంది మౌనిక , లక్ష్మీ,మంగ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి విద్యార్థినికి పరామర్శ

**- పరామర్శించిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,పలువురు నేతలు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** మండలం లో లు గు కేజీబీవి పాఠశాల మేడ మీద నుండి దూకి తీవ్ర గాయాలైన సి. హెచ్ వందనను పొందూరు మండల టిడిపి నాయకులు పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ రవికుమార్ ఆదేశాల మేరకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,,మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ ఆసుపత్రిలో విద్యార్థిని కుటుంబ సభ్యుల మాట్లాడారు. ఈ సందర్భంగా తీవ్రంగా గాయపడిన తన కుమార్తెకు మెరుగైన చికిత్స అందేలా చూడాలని విద్యార్థిని తల్లి లక్ష్మీ నాయకులను కోరారు. వైద్య అధికారులతో ఎమ్మెల్యే సంప్రదింపులు సంప్రదింపులు చేస్తారని మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,,ఎంపిటిసిలు బాడానహారిక ,అనకాపల్లి వాణి , దండా రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పోటీలు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు లో గల యంగ్ స్టార్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం నాడు పొందూరు మండల స్థాయిలో గల ప్రభుత్వ ప్రవేట్ చదువే 8 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ మోడల్ లో ప్రతిభా పరీక్షా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక మనసవేణి హైస్కూల్ లో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో సుమారు 15 పాఠశాలల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్లబ్ సీనియర్ సభ్యులు దండా సూరిబాబు ,మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు చేతుల మీదుగా ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికి తీసేలా టాలెంట్ పరీక్షలు , క్విజ్ పోటీలు నిర్వహించడం చల్లా గొప్ప విషయమన్నారు. వీటితో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ యూత్ క్లబ్ అందరి మన్నలను పొందుతుందన్నారు. అదే విధంగా ఈ నెల 28 వ తేదీన యూత్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష , కార్యదర్శులు గుడ్ల చంద్రశేఖర్ రావు ,మన్యాన వెంకటరావు, క్లబ్ సాహితీ కార్యదర్శి గిడిజాల భాస్కర రావు , కోశాధికారి కోరుకొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసవేణి కాన్వెంట్ కరస్పాండెంట్ ఎం.ఆర్.ఆర్.సి.హెచ్ కుమార్ ,జాతీయ అవార్డు గ్రహీత గోపాల రావు , క్లబ్ సభ్యులు బలివాడ శివకుమార్ , మల్లిక రవణ మూర్తి ,ధర్మ వరపు పోలినాయుడు , సి. హెచ్ శోభన బాబు , ఎం భోగిరాజు ,మొగదాల రమణా రావు ,ఎం శ్రీరంగ నాయకులు ,పి సూర్యం , మలి పెద్ది వెంకట రావు , దండా శ్రీనివాస రావు ,బి హరిబాబు , ఎం కిషోర్ ,కె మధు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతి పరిరక్షణకు కృషి చేయాలి

**- ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు**

**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రపంచ శాంతి పరిరక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం లోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతియుత పరిస్థితులను పెంపొందించే లక్ష్యంతో ప్రతియేటా సెప్టెంబర్ 21 అంతర్జాతీయ శాంతి దినోత్సవం గా నిర్వహిస్తారన్నారు. శాంతి మార్గం ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని, శాంతి అంటే సంఘర్షణ లేకపోవడం మాత్రమే కాదని, పరస్పర అవగాహన, సహకార స్ఫూర్తితో విభేదాలను పరిష్కరించు కోవడం, మంచి భాగస్వామ్య ప్రక్రియలు, మొదలైనవన్నీ ఇందులో భాగమేనని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ఇది హక్కులను పరిరక్షిస్తూ మానవ సంబంధాల బలోపేతంపై దృష్టి సారిస్తుందన్నారు. విద్య ద్వారా, హింస వల్ల కలిగే నష్టాలు గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, సామరస్యం, పరస్పర గౌరవం ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ




కార్యక్రమంలో ఇస్కఫ్ రాష్ట్ర శాఖ సభ్యులు ఎం.మల్లేశ్వరరావు, ఇస్కఫ్ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి, గేదెల ఇందిరా ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు స్టార్ వాకర్స్ క్లబ్, కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు స్టార్ మహిళా క్లబ్ ప్రతినిధి గేదెల లక్ష్మీ.. సీనియర్ జర్నలిస్ట్ నాగేశ్వర ఈశ్వరరావు..బాలల హక్కుల పరిరక్షణ వేదికల రాష్ట్ర అధ్యక్షులు గురుగుబెల్లి దామోదరరావు, జిల్లా శాఖ కన్వీనర్ బెండాలం వరలక్ష్మి ల సారథ్యంలో ఈ ప్రోగ్రాం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ ఉపాధ్యక్షులు సీపాన రామారావు, జాయింట్ సెక్రెటరీ దిబ్బ ప్రసాదరావు, విశ్వశాంతి సంఘ సభ్యులు, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గోలీ ఉమామహేశ్వరరావు .. ఎండ మోహన్.. గోలీ సంతోష్.. వాకర్స్ క్లబ్ మాజీ గవర్నర్ పీజీ గుప్తా...శ్రీకాకుళం యువ రచయితల వేదిక జిల్లా శాఖ కన్వీనర్ టి.ఎర్రమ్మ, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలు కొనసాగుతాయి





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** నారా లోకేష్ గారికి కృతజ్ఞత తెలిపిన సాకే గోవింద్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, గుంటకల్ డివిజన్ అనంతపురం సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన ఆర్డీటీ మానవత్వానికి చిరునామా మాంఛో ఫెర్రర్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం ఆర్డీటీ నిర్వాహకుడు మాంఛో ఫెర్రర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీటీ సేవలకు కలిగిన అంతరాయం, అనంతర పరిణామాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అంటే ఒక స్వచ్ఛంద సంస్థ కాదు. లక్షలాది పేదల బతుకుల్లో వెలుగు నింపిన ఆశాకిరణం. తాత్కాలిక సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు అన్ని మార్గాలు చూస్తున్నాం. ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు పూర్తి సహకారం అందిస్తాం" అని నారా లోకేష్ భరోసా ఇచ్చారు. అంతేకాక, కేంద్రంతో సంప్రదింపులు జరుగుతున్నాయని, విద్య, వైద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో ఆర్డీటీ అందిస్తున్న సేవలు త్వరలోనే యథాతథంగా కొనసాగుతాయని తెలిపారు. తెలుగు ప్రజల పట్ల, తెలుగు భాష పట్ల ఎనలేని ప్రేమ చూపిన మాంఛో ఫెర్రర్‌పై తనకెంతో అభిమానం ఉందని మంత్రి లోకేష్ తెలిపారు.

# విజిబుల్ పోలీసింగ్" తో ప్రజలకు భద్రతా భరోసా





**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా (ప్రతాప్)** జిల్లాలో ప్రజల భద్రత కోసం పోలీసులు చేపట్టిన "విజిబుల్ పోలీసింగ్" కార్యక్రమం మరింత బలోపేతం అవుతోంది.జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు, పోలీసులు రోజువారీగా వాహనాల తనిఖీలు, రాత్రి పహారాలు, చెక్ పోస్టుల వద్ద కఠిన తనిఖీలు నిర్వహిస్తున్నారు. గంజాయి, నిషేధిత వస్తువుల రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటూ అక్రమాలను అరికడుతున్నారు. మరోవైపు సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి. ప్రజలు "తెలియని లింకులు క్లిక్ చేయవద్దు, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దు" అని పోలీసులు సూచిస్తున్నారు. రోడ్డు భద్రతపై కూడా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ కఠినంగా నిషేధించామని తెలిపారు. ఆటోలలో ఎక్కువ మందిఎక్కించుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విజిబుల్ పోలీసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ, భద్రతకు భరోసా ఇస్తామని జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించండి అని పిలుపునిచ్చారు.

## నిరుపేదలకు అండగా మురళిరాజు




**కాకినాడ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన కొప్పర్తి అమ్మాజీ ని వైయస్సార్సీపీ నాయకుడు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఆదివారం పరామర్శించారు.ఇటీవల రెండు మోకాళ్లకు గాయాలతో బాధపడుతున్న అమ్మాజీ ని పలకరించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఆయన రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు గంట గంగబాబు, తోతేటి శేఖర్, దారా నూకరాజు, నార్లంక వెంకన్నబాబు, మిత్తన వీరబాబు, చెవల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో12 మంది కి కంటి ఆపరేషన్లు




**రాయచోటి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 12 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లె, ఎర్రవారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ,పెద్దమండెం,కదిరి,ఎన్.పీ.కుంట,చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 45 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 12 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,న్యాయవాది డాక్టర్ జి.ఎస్.బి.పవనిష్ రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి,ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ ఐ ఎస్ ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**కుక్కునూరు,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 21 :** ఏఐఎస్ఎఫ్ నూతన మండల కమిటీని ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శిగా సారంగి శౌర్య,అధ్యక్షులుగా చీనేని.క్రాంతిచైతన్యను ఎనుకున్నారు. తొమ్మిది మంది సభ్యులతో గల కమిటీని ఎన్నుకున్నారు.మండల కమిటీ సభ్యులుగా ప్రేమచరణ్, బన్నీ, మణికంఠ, మనోజ్, లక్కీ,సాయికుమార్, ముజాయిత్ లను ఎన్నుకున్నార.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి బాబూరావు,శ్యామల పాల్గొన్నారు.

## ఈనెల 22న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

**అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**

**అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా (ప్రతాప్)** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరిం చేందుకు ఈనెల 22న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చుని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలి.

## మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా రియాజూర్ రెహమాన్ నియామకం



**రాయచోటి సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా మైనారిటీ నేత రియాజూర్ రెహమాన్ నియమించ బడ్డారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించి నందుకు జగన్మోహన్ రెడ్డి కి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. రియాజూర్ రెహమాన్ మాట్లాడుతూ .. పార్టీ బలోపేతానికి శక్తికీ మించి కృషి చేస్తానని, పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దసరా శరన్నవరాత్ర మహోత్సవాలను జయప్రదం చేయండి

**బద్వేల్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దసరా శరన్నవరాత్ర మహోత్సవము జయప్రదం చేయాలని అధ్యక్షుడు దేవతి సురేంద్ర మరియు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.. ఆదివారం సాయంత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ఆవరణలో ఆలయ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి శరన్నవ రాత్ర మహోత్సవాలకు సంబంధించి పుస్తక ఆవిష్కరణ గావించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు ఈ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. 28వ తేదీ ఆదివారం ఉదయం 7:30 నుండి మధ్యాహ్నం వరకు తిరుపతి శాఖ వారి సౌజన్యంతో శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి (మధురై) ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున దీనిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాల్సినదిగా కోరడం జరిగింది.ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ శ్వాసత ధర్మకర్త పొద్దుటూరు కిషోర్ కుమార్, వైస్ ప్రెసిడెంటు లు వడ్లపూడి నాగభూషణం, తిరువీది లక్ష్మణరావు, ఓబులశెట్టి చిన్న సుబ్బరాయుడు, జాయింట్ సెక్రెటరీ లు చిప్పగిరి ఆంజనేయులు, దేవతి వెంకట సుధాకర్ మరియు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆర్యవైశ్య యువజన సంఘం తదితరులు పాల్గొన్నారు.



# 2047 స్వర్ణ భారత్ నిర్మాణం కోసం యువత కీలక పాత్ర పోషించాలి:

**మంజుల వెంకటేష్**
**బిసి హాస్టల్ లో నషా ముక్త్ భారత్ ఫర్ వికసిత భారత్ 2047 కార్యక్రమం నిర్వహించిన ఆ నలుగురు సేవాసమితి**

**గుంతకల్లు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నషా ముక్త్ భారత్ ఫర్ 2047" కార్యక్రమం స్థానిక పాత గుంతకల్లు బీసీ బాయ్స్ హాస్టల్‌లో "ఆ నలుగురు సేవా సమితి" ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు మంజుల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత చదువుతో వెలుగులు నింపాలి.వారి భవిష్యత్తు మెరుగుపడాలని,దేశ నిర్మాణం లో వారు కీలక పాత్ర పోషించాలి. యువశక్తి దేశానికి నిజమైన శక్తి. అందుకే గంజాయి,డ్రగ్స్,మద్యపానం, ధూమపానం వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి"అని యువత మన దేశం యొక్క కలలు,ఆశలు, భవిష్యత్తు దేశం కోసం మీరు వ్యసనాల బంధనాల నుండి విముక్తి పొంది,విద్యా,విజ్ఞాన, విలువల మార్గంలో నడిస్తే భారత్ 2047 నాటికి నిజమైన సువర్ణ భారత్‌గా అవతరిస్తుం ది.మీలో ప్రతి ఒక్కరూ మార్పు కు నాంది కావాలి"అని ఉత్సాహపరస్తు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏపీ చక్రపాణి ,కేశవ, సభ్యులు పురుషోత్తం,ఆటో వేణు,వి. మహేష్, లింగేశ్వర్, బాబు, శ్రీనివాస్, స్నేహ,అంజలి,అంజి, మారుతి రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి గ్రీవెన్స్ విచారణతో రూటు మారిన బిసి రైతు భూకబ్జా బాగోతం





**రెవెన్యూ పోలీసు విచారణలో పాక్షిక నిజాలు వెలుగులో కి**

**గుంతకల్లు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**బిసి రైతు స్వర్గీయ పోతురాజు యాదవ్ వ్యవసాయ భూమి దాదాపుగా ఒక ఎకరం భూమి ఆక్రమణ చేసినారని గతంలో ఆర్డిఓ నివేదిక మరియు ఎమ్మార్వో ఎండార్స్మెంట్ ద్వారా ముఖ్యమంత్రి గ్రీవెన్స్ నుండి కలెక్టర్ ఆదేశాలతో సంబంధిత వ్యక్తులను విచారించి ఆయుష్ కళాశాల చెందిన డాక్టర్ బొల్లినేని వెంకటేశ్వర్లు భూమి ఆక్రమించిన విషయా న్ని గతంలో ఎమ్మార్వో నివేదిక ఇచ్చారు. దీనిని సదరు కోర్టు వారికి కూడా సంబంధిత రెవెన్యూ అధికారులు నివేదిక ద్వారా తెలియజేశారు. దీని ఆధారంగా బాధిత కుటుంబా నికి చెందిన డాక్టర్ సందే మాధవరావు ఇటీవల ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం నందు అనంతపురంలో ప్రజా గ్రీవెన్స్ నందు సంబంధిత వ్యక్తులను విచారణ చేసి పోలీసులు అరెస్టు చేసి భూమిని అప్పగించాలని ఫిర్యాదు చేసారు. పోలీసులు ఆగమేఘాల మీద సర్వేయర్ నుండి రీ సర్వే చేసి సమగ్ర విచారణ చేయకుండా భూమి కబ్జా కాలేదని,నిర్ధారణకు వచ్చారు.పోలీసు వారి సమక్షంలో డాక్టర్ వెంకటేశ్వర్లు గతంలో ఎకరం భూమిని దాదాపు 20 సంవత్సరాలుగా తన స్వాధీనంలో కలదు అని, ఈ భూమి ప్రభుత్వ భూమి అని ఒకసారి,కీడు మేలు క్రింద గతంలో అమ్మిన వ్యక్తులు నాకు ఇచ్చారని అసంబద్ధ విషయాలు చెప్పారు. అందు లో 40 సెంట్లు భూమిని గురునాథ స్వామి అనే వ్యక్తి భూమిని కూడా ఆక్రమణ లో లేదని నిజ నిజాలు తెలుసుకో కుండా కేసులు నుంచి తప్పించుకోవడానికి ఆక్రమణకు కాలేదని తెలియజేస్తూ,ఎమ్మార్వో ద్వారా ఎండార్స్మెంట్ ఇచ్చి గ్రీవెన్స్ కు సమాధానం ఇచ్చారు. ఇందులో మొత్తం భూమి సబ్ డివిజన్ చేయ కుండా, ప్లాన్ ను అతిక్రమించి భవనాలు నిర్మించారు. ఇందు లో పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి తలదూర్చి వాస్తవ విషయాన్ని అధికారు లతో తప్పుదారి పట్టించి అరెస్టు నుండి తప్పించి నట్లు బాధిత రైతు కుటుంబం అభిప్రాయ పడింది.ఈ విషయాన్ని పై అధికారులకు, మరియు కోర్టు ద్వారా మరల విచారణ చేయాలని బాధితు లు కోరుతున్నారు.

# డాక్టర్ బాబ్జికి వైస్సార్సీపీ నాయకుల పరామర్శ.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 21.** పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బాబ్జీ కుమారుడు డాక్టర్ అంజిబాబు శనివారం అకాలమరణం చెందిన విషయం విధితమే.వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత స్థానిక వైసీపీ నాయకులతో కలిసి ఆదివారం డాక్టర్ బాబ్జి నివాసానికి వచ్చి అంజిబాబు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బాబ్జిని పరామర్శించి తమ సానుభూతి ని తెలిపారు. డాక్టర్ బాబ్జిని పరామర్శించిన వారిలో వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు.., రాష్ట్ర వైసిపి బిసి విభాగం సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్,రాపాక శివకుమార్, రామానుజుల చిన మదు, కుమారి జ్యోతి, లక్ష్మి విమల,హేమలత తదితరులు ఉన్నారు.



## మహాలయ అమావాస్య అన్న దానం



**తాళ్లపూడి, సెప్టెంబర్21, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి గోదావరి గట్టువద్ద గౌతమేశ్వరస్వామి ,సత్యన్నారాయణ స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా అన్నదానాన్ని నిర్వహించారు. మహాలయ అమావాస్య రోజున చేసే అన్నదానం సకల దేవ తలతో పాటు పితృదేవతల అనుగ్రహాన్ని కలిగిస్తుందని పురాణ ఉపన్యాసకులు పరస. రాధాకృష్ణపేర్కొన్నారు.గౌతమేశ్వరస్వామి వారికి అన్నాభిషే కం నిర్వహించారు. కవల శ్రీని వాస్ గణపతి యువజన సం ఘం సభ్యులు,రేకపల్లి వీరాస్వామి, దూడల. మునేశ్వర రావు, సిద్ధంశెట్టి. కృష్ణ తదిత రులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.రెండు వేలకి మంది పైగా భక్తులు పాల్గొని అన్నప్రసాదా లు స్వీకరించారు. భక్తులతో ప్రాంగణం అంతా కిటకిటలాడింది

## సూర్యలంక బీచ్ ఫెస్టివల్ భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ ఉమామహేశ్వర్



**బాపట్ల సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సూర్యలంక బీచ్ ఫెస్టివల్ సెప్టెంబర్,26, 27, 28, జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 27న విచ్చేయనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదివారం భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. పార్కింగ్, ట్రాఫిక్, యాత్రికుల భద్రతపై పోలీసు అధికారులకు సూచనలు జారీ చేస్తూ, వర్షాల కారణంగా ప్రత్యామ్నాయ పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. సభా వేదిక, కాన్వాయ్ మార్గంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎస్‌బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, రూరల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు అర్బన్ సిఐ లింగప్ప




**బద్వేల్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆదివారం నాడు బద్వేల్ పట్టణంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ చట్టాలపై అర్బన్ సీఐ లింగప్ప అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఆటో ఆర్ సి , ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, అన్ని రికార్డులు కరెక్ట్ గా ఉండి ప్రజలకు ఇబ్బంది జరగకుండా ప్రయాణికులను సురక్షితంగా తీసుకువెళ్లాలని అంతేకాకుండా ఆటోలు క్రమబద్ధం ఉండి నడపాలని అంతేకాకుండా రికార్డులు లేని వారిపై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నపిల్లలకు డ్రైవింగ్ లైసెన్సు లేనివారికి ఆటోలు ఇస్తే కఠినంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు ఎవరైతే సైలెన్సర్లు తీసివేసి శబ్ద కాలుష్యం కలుగజేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు మొబైల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబ్జి కి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పరామర్శ.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్. 21.**పట్టణ ప్రముఖ వైద్యులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ త్సవటపల్లి సత్యనారాయణమూర్తి (డాక్టర్ బాబ్జి) కుమారుడు డాక్టర్ అంజిబాబు శనివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం విధితమే. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ఆదివారం ఢిల్లీ నుండి చరవాణి ద్వారా డాక్టర్ బాబ్జిని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రస్తుతం ఢిల్లీ లో ఉండటం వలన రాలేకపోయానని, త్వరలో వచ్చి కలుస్తానని కేంద్ర సహాయ మంత్రి వర్మ డాక్టర్ బాబ్జికి తెలిపారు.

## దసరా ఉత్సవాలకు మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయి కృష్ణ గారిని ఆహ్వానించిన: ఆర్యవైశ్యులు



**గోపవరం సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్)** ఆదివారం నాడు బద్వేల్లో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు అత్యంత వైభవంగా దసరా ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి ఈ సందర్భంగా శ్రీ రాచపూడి విద్యా సంస్థల అధినేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్వేల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట్ సాయి కృష్ణ గారిని కలిసి బద్వేలు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ వారు ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు ట్రెజరర్ భూపాలం నాగరాజా రావు ఉపాధ్యక్షులు మాలపాటి వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త యాదాల కృష్ణమూర్తి, పద్మావతి మెడికల్ స్టోర్ అధినేత దర్శి సుబ్బరాజా,చాటకొండుసత్యనారాయణ ప్రసాద్ జాయింట్ సెక్రటరీ దిండుకుర్తి సుబ్బరాయుడు జాయింట్ ట్రెజరర్ కొప్పరపుశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పోటీలు






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు లో గల యంగ్ స్టార్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం నాడు పొందూరు మండల స్థాయిలో గల ప్రభుత్వ ప్రవేట్ చదువే 8 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ మోడల్ లో ప్రతిభా పరీక్షా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక మనసవేణి హైస్కూల్ లో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో సుమారు 15 పాఠశాలల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్లబ్ సీనియర్ సభ్యులు దండా సూరిబాబు ,మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు చేతుల మీదుగా ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికి తీసేలా టాలెంట్ పరీక్షలు , క్విజ్ పోటీలు నిర్వహించడం చల్లా గొప్ప విషయమన్నారు. వీటితో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ యూత్ క్లబ్ అందరి మన్నలను పొందుతుందన్నారు. అదే విధంగా ఈ నెల 28 వ తేదీన యూత్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష , కార్యదర్శులు గుడ్ల చంద్రశేఖర్ రావు ,మన్యాన వెంకటరావు, క్లబ్ సాహితీ కార్యదర్శి గిడిజాల భాస్కర రావు , కోశాధికారి కోరుకొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసవేణి కాన్వెంట్ కరస్పాండెంట్ ఎం.ఆర్.ఆర్.సి.హెచ్ కుమార్ ,జాతీయ అవార్డు గ్రహీత గోపాల రావు , క్లబ్ సభ్యులు బలివాడ శివకుమార్ , మల్లిక రవణ మూర్తి ,ధర్మ వరపు పోలినాయుడు , సి. హెచ్ శోభన బాబు , ఎం భోగిరాజు ,మొగదాల రమణా రావు ,ఎం శ్రీరంగ నాయకులు ,పి సూర్యం , మలి పెద్ది వెంకట రావు , దండా శ్రీనివాస రావు ,బి హరిబాబు , ఎం కిషోర్ ,కె మధు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- ప్లాంట్ ఏర్పాటు జరిగితే వేలాది గిరిజన కుటుంబాలు పరిస్థితేంటి ?
- ఏ జిల్లాలో ఏర్పాటు చేయని పవర్ ప్లాంట్ శ్రీకాకుళం జిల్లాకే ఎందుకు ?
- గ్లోబల్ వార్మింగ్ కు ప్రధాన కారకాలు ధర్మల్ పవర్ ప్లాంట్లు
- ప్రపంచమే ధర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటును వ్యతిరేకిస్తుంది
- అభివృద్ధి పేరుతో పెద్ద నిప్పుల కుంపటిని నియోజకవర్గం మీద రుద్దుతున్నారు
- ప్లాంటు ఏర్పాటు జరిగితే దీర్ఘకాలిక వ్యాధులతో భవిష్యత్ తరాలు నాశనం అవుతాయి
- ఇది కేవలం స్థానిక ఎమ్మెల్యే స్వలాభం కొరకు మాత్రమే
- నియోజకవర్గ ఎమ్మెల్యే చింతాడ రవికుమార్



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** బూర్జ ,సరుబుజ్జిలి మండలాల పరిధిలో గల వెన్నెలవలస గ్రామంలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించిన ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ అన్నారు. ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఆమదాలవలస లో తన ఛాంబర్ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మల్ ప్లాంట్ ఏర్పాటు వలన బూర్జ, సరుబుజ్జిలి, ఆమదాలవలస, శ్రీకాకుళం రూరల్, ఎల్ ఎన్ పేట, హిరమండలం, సీతంపేట, పాలకొండ, సంతకవిటి మండలాల్లో కాలుష్యం, వాతావరణ మార్పు, భూముల విలువ కోల్పోవడం, పంటల నాశనం లాంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో తరతరాలుగా జీవనం సాగిస్తూ నివసిస్తున్న వేలాది మంది గిరిజనులు అలాగే 9 మండలాల్లోని ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ ప్లాంట్ ఏర్పాటు జరిగితే ఆయా గిరిజన గ్రామాల ప్రజలు ఎక్కడకు వెళ్ళాలి, ఎలా బ్రతకాలో కూటమి ప్రభుత్వం ఆలోచించలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో ఏర్పాటు చేయని ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే ఎందుకున్నారు. ఏ జిల్లా కూడా పవర్ ప్లాంట్ నిర్మాణానికి అంగీరించదని ,ఎందుకంటే ప్లాంటు నిర్మాణం వల్ల జరిగే అనర్థాలు ప్రతీ ఒక్కరికి తెలుసన్నారు. పవర్ ప్లాంట్ కావాలి అనే జిల్లా ఇంకొకటి ఏదైనా ఉంటే చెప్పమని సవాల్ చేశారు. పారిస్ ఒప్పందం 2015 అలాగే బాకు ఒప్పందం 2024 ప్రకారం 2030 కల్లా ప్రపంచం లో ఉన్న ధర్మల్ విద్యుత్ ఉత్పత్తి 50% తగ్గించుకొని 2050 కల్లా 0% చేస్తామని 195 దేశాలు ఒప్పందం మీద సంతకం చేశాయి అంటే ధర్మల్ ప్లాంట్ లు ఎంత ప్రమాదకరమో మనం అర్థం చేసుకోవాలన్నారు .పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ 1.5 డిగ్రీలు సెంటిగ్రేట్ కన్నా ఎక్కువ పెరగకుండా చేయడమే లక్ష్యంగా ఈ ఒప్పందాలు జరిగాయని ,గ్లోబల్ వార్మింగ్ కు ప్రధాన కారకాలు ధర్మల్ పవర్ ప్లాంట్లు అనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. కాబట్టి ప్రపంచమే ధర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటును వ్యతిరేకిస్తోందని ,అభివృద్ధి పేరుతో పెద్ద నిప్పుల కుంపటిని ఆమదాలవలస నెత్తి మీద రుద్దుతున్నారన్నారు. అంత మంచి ఉపాధి కల్పించే 32000 కోట్లు పరిశ్రమ అయితే చంద్రబాబు కుప్పం కి ఇస్తాడు కానీ ఆమదాలవలస కు ఇస్తాడా? ఇక్కడే మనం అర్థం చేసుకోవాలన్నారు. శ్రీకాకుళం జిల్లా కు ఉపాధి కల్పించే దాతృత్వం చంద్రబాబుకు ఉంటే 50 కోట్లు పెడితే లక్షలమందికి ఉపాధి కల్పించే వంశధార పూర్తవుతుందన్నారు. మరో 1000 కోట్లు పెడితే మూలపేట పోర్ట్ , 100 కోట్లు పెడితే షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ అవుతుందని , ఇవేమి చెయ్యని చంద్రబాబు 32000 కోట్లు మన జిల్లాకు స్థానిక ఎమ్మెల్యే చెబితే ఒప్పుకోవడంలో దాగి ఉన్న కుట్రను ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. ప్లాంట్ నుండి వెలువడే విషపూరిత వాయువులు వల్ల వాయు కాలుష్యం, దీర్ఘ కాలిక శ్వాస కోశ వ్యాధులు, గుండె జబ్బులు, కాన్సర్ లాంటి రోగాలు వచ్చి ఈ ప్రాంతంలో భవిష్యత్తు తరాలు నాశనం అవుతాయన్నారు. ధర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం కేవలం స్థానిక ఎమ్మెల్యే స్వలాభం కోసం మాత్రమే నని ,ఇసుక దందాతో కోట్లు సంపాదించడమే కాకుండా ప్లాంట్ నుండి వచ్చే బూడిద తో సిమెంట్ ఫ్యాక్టరీ తెరవాలన్న దురుద్దేశ్యం తో ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి

# ఇదే నా సంపద సృష్టి అంటే బాబు గారు

జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలు ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం

ప్రైవేటు వ్యక్తులు ఇస్తున్నారంటే ఎన్ని వేల కోట్లు చేతులు మారాయి

కారు చౌకగా మెడికల్ కాలేజీలు భూమి అమ్మకం

వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్




**రాయచోటి సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్యం, మన విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలు పెంచేలా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకొచ్చిన వైయస్ జగన్ గారు నేడు చంద్రబాబు గారు పీపీపీ అంటూ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేస్తున్న. ప్రభుత్వ ఖజానాకి ఏటా వేల కోట్ల రూపాయలు నష్టం.. ప్రైవేటు వ్యక్తుల జేబులు మాత్రం ఫుల్. లక్షల్లో ఫీజులు ప్రైవేటు వ్యక్తుల జేబుల్లోకి మెరిట్ సీట్లు కోట్ల రూపాయలు డబ్బులున్న వల్ల పిల్లలకి సీట్లు. ఇదేనా సంపద సృష్టి అంటే చంద్రబాబు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. బీసీ నాయకులకు కలిసి మీడియాతో మాట్లాడుతూ. వైఎస్ఆర్సిపి మెడికల్ కాలేజ్ ల గురించి మోడల్ ను వ్యతిరేకిస్తున్నది. ఆరోజు జగనన్న ప్రభుత్వంలో 17 కాలేజ్ లకు కేంద్రనుంచి అనుమతి తీసుకొంది.దానిలో 5 మెడికల్ కాలేజ్ లు స్టార్ట్ చేశారు. రెండు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యి ఉన్నాయి. రెండు సంవత్సరాల నుండి క్లాసులు జరుగుతున్న గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు 1 విజయనగరం 2 ఏలూరు.3 రాజమండ్రి.4 మచి లీపట్నం.5 నంద్యాల. ఈ కాలేజీలలో ఆల్రెడీ క్లాసులు జరుగు తున్నవి. అన్నింటిలో కలిపి ప్రతి కాలేజ్ కి 150 సీట్ ల చొప్పున 750 సీట్ లు మన కి వచ్చాయి.750 సీట్ లు ప్రైవేట్ కు అమ్ముతున్నారు బాబు గారు..అంతే కాకుండా ఎకరా భూమి లీజుకు 100 రూపాయలు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారు. 12 మెడికల్ కాలేజ్ లలో సీట్లు గవర్నమెంట్ ప్రాతిపదిక మీద కేటాయించినట్లైతే ప్రతీ ఒక్క కాలేజ్ లో 150 సీట్లకు 18 సీట్ లు సెంటర్ రిజర్వేషన్ కి ఇచ్చి 132 సీట్లలో 66 సీట్ లు మెరిట్ విద్యార్థులకు ఇవ్వవాలి 150 సీట్లలో 44 విద్యార్థులకు రావలసిన అలాగే ఎస్సీ విద్యార్థులకు 22 ఇవ్వాలి. సీట్లు.ఈ విధంగా మెరిట్ 33 సీట్లు ఇవ్వాలి అలా కాకుంటే , బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు నష్టపోతారు. కానీ అదే పర్యవేటికర్ణ చేస్తే పేద విద్యార్థులు నష్టపోతయారు.ఎలెక్షన్లలో చంద్రబాబు ఇది తప్పు పూర్వ విధానం కంటిన్యూ చేస్తానని చెప్పి మొత్తం వ్యవస్థనే పర్వేట్ కి విధానములో ఇచ్చేస్తున్నారు. సంవత్సరానికి ఎకరానికి 100 రూపాయల అద్దె అంట. అంటే తనకు నచ్చిన వాళ్లకు కట్టబెట్టడానికే అని స్పష్టంగా అర్థం అవుతుంది.6,000 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే అన్ని గవర్నమెంట్ కాలేజిలు పూర్తి అవుతాయి.ఆ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టకుండా ప్రైవేట్ కి ఇచ్చేస్తుందంటే పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్టే అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బసవరాజ్. కడప జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శివరాం యాదవ్.లు కలిసి కుటమీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## అంకెం ఇందిరా ప్రియదర్శిని కి జి.కొండూరు టీడీపీ నాయకుల సత్కారం



**జి.కొండూరు:(సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సీ,ఏరియా నాయకులు మాజీ సర్పంచ్ చంద నాగయ్య,బడుగు రమేష్ , బేతపూడి ఏసు, బేతపూడి చిన్న నరసయ్య, పల్లా దుర్గారావు,చంద మురళి , నిలపాలా వెంకటేశ్వరావు, తదితరులతో కలిసి ఆదివారం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ సతీమణి ఇందిరా ప్రియదర్శినికి,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వివిధ కార్పొరేషన్ కమీటి లలో మైలవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో ఇరిగేషన్ డెవెలప్మెంటల్ కార్పొరేషన్ కి సంబంధించి ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం నుంచి డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించి, అభినందించారు.

## లోలుగు ఉపహార్ సంస్థను సందర్శించిన శక్తి 2 ఇంచార్జి రమణ మూర్తి



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** జిల్లా ఆదేశాల మేరకు ఆమదాలవలస శక్తి 2 ఇంచార్జి డి రమణ మూర్తి , ఎ.ఎస్. ఐ పొందూరు మండలం లోలుగు గ్రామంలో ఉన్న లోలుగు ఉపహార్ సంస్థను ఆదివారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ సమక్షంలో విద్యార్థులకు శక్తి యాప్ గురించి వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్లు 100/112 ,1098 ,181,1091,1930 ,1972 సేవలు గురించి తెలియజేశారు. వీటితో పాటు బాల్య వివాహాలు , పోక్సో చట్టం , తప్పిపోయిన పిల్లలు గురించి ,మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపహార్ ప్రాజెక్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నిమ్మల.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 21.** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన పేద వర్గాల వారికీ మంజూరయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం పాలకొల్లు లోని క్యాంపు కార్యాలయం వద్ద పంపిణీ చేశారు.ఈ సందర్బంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఈరోజు సీఎం అర్ యఫ్ లో మంజూరు అయిన 31 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చెయ్యటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పాలకొల్లు నియోజకవర్గం లో 7 కోట్ల 35లక్షల విలువైన చెక్కులను బాధితులకు అందచెయ్యటం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం లోని టీడీపీ బిజెపి జనసేన నాయకులు సర్పంచ్ లు ఎంపీటీసీ లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకుసుగవాసి ప్రసాద్ బాబు ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**రాయచోటి సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గాంధీబజార్ లో శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి దేవి ఆలయంలో దసరా ఉత్సవాలకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారిని ఆలయ అధ్యక్షులు పబ్బిశెట్టి సురేష్ కుమార్ గారు మరియు కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించినారు.

# నేటి నుండి వీరభద్ర స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు

**రాయచోటి సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** దసరా పండుగ ఉత్సవాలలో భాగంగా దేవి శరన్నవరాత్రి అలంకార ఉత్సవాలు ఈనెల 22వ తేదీ సోమవారం నుండి అక్టోబర్ 2 వ తేదీ గురువారం వరకు 11 రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు గాను అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని పలు ఆలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ క్రమంలోనే రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో ఈనెల 22 వ తేదీ నుండి అక్టోబర్ నెల 2 వ తేదీ వరకు దసరా నవరాత్రులు అత్యంత వైభవంగా చేపట్టనున్నారు. ఈ నవరాత్రులలో భాగంగా శ్రీ భద్రకాళీ అమ్మవారు ప్రతి రోజు వివిధ అలంకారములలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే అక్టోబర్ నెల 2 వ తేదీ గురువారం విజయదశమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు శమీపూజ తదనంతరం రాయచోటి పట్టణ పుర వీధులలో శ్రీ భద్రకాళీ .సదరు దసరా నవరాత్రులకు భక్తాదులందరూ పాల్గొని స్వామి వారి అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.వి.రమణారెడ్డి తెలియజేశారు. దేవి శరన్నవరాత్రులలో భాగంగా అక్టోబర్ నెల 2 వ తేదిన విజయదశమి సందర్భంగా శ్రీ భద్రకాళీ అమ్మవారికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,సతీమణి మండిపల్లి హరితమ్మ వారి కుటుంబ సభ్యుల అధర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. అలాగే రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ చెక్పోస్ట్ శివాలయం,పాత రాయిచోటిలోని ప్రాచీన శ్రీ ద్రాక్షాయణి సమేత అగస్తీశ్వరాలయం,కొత్తపేట రామాపురం లోని చౌడేశ్వరి దేవి ఆలయం,ఎన్జీవో కాలనీలోని లక్ష్మీ గణపతి ఆలయం, చిన్న ముక్క పల్లె సమీపంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర విశాలాక్షి ఆలయం,పాత రాయచోటికి సమీపంలోని తోపు గంగమ్మ ఆలయం,గాంధీ బజారులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు 11 రోజులు పాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



# దసరా మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు పంచహారతులు నిలిపివేత






**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** తేది: 22.09.2025 నుండి 02.10.2025 వరకు శ్రీ స్వామివారి దేవస్థానం నందు జరగనున్న దసరా మహోత్సవాల సందర్భంగా ప్రతీ రోజు ప్రధాన ఆలయం, శ్రీ వన దుర్గమ్మ ఆలయం, కనక దుర్గమ్మ ఆలయం వద్ద వైదిక కమిటీ సూచనల మేరకు వైదిక కార్యక్రమాలు, కుంకుమ పూజలు నిర్వహించబడతాయి. రాత్రి 6.30 గం.ల నుండి 7.00 గం.ల వరకు కవాట బంధనం, అనంతరం ప్రధాన ఆలయం వద్ద వైదిక సిబ్బంది, ఋత్వికులతో దర్బారు సేవ జరుగుతుంది. ఈ నేపథ్యంలో 22.09.2025 నుండి 01.10.2025 వరకు పంచహారతులు సేవలు నిలిపివేయబడతాయి. రాత్రి 6.30 గం.ల నుండి 8.00 గం.ల వరకు రూ.200/- టిక్కెట్లపై అంతరాలయ దర్శనాలు నిలుపుదల చేయబడతాయి. అందువల్ల సన్నిధి విభాగము వారు అన్ని కౌంటర్లలో పనిచేసే సిబ్బందికి తగు సూచనలు ఇవ్వవలసిందిగా కోరడమైనది.

# శక్తి సహితమే శివం - శక్తి రహితమే శవం

**ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం**

**ప్రశాంత్ నగర్ బస్తీలో కన్నుల పండువగా విజయదశమి ఉత్సవం**

**శేరిలింగంపల్లి :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ డిబి రావు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ



సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు. 1)కుటుంబ విలువలు కాపాడాలి. 2)స్వదేశీ వస్తువులను వాడాలి. 3)పర్యావరణ పరిరక్షణ. 4)పౌర విధులకు కట్టుబడటం. 5) సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెయింట్ జార్జ్ ఆర్థోడాక్స్ చర్చి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల, చింతల్‌లోని సెయింట్ జార్జ్ ఆర్థోడాక్స్ చర్చి తన 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ జూబ్లీ వేడుకల్లో భాగంగా సమాజ శ్రేయస్సును ప్రోత్సహించే ఉద్దేశంతో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌తో కలిసి ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. సుమారు 150 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో ఆరోగ్య పరీక్షలైన ఎత్తు, బరువు, బీఎంఐ, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, హిమోగ్లోబిన్, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, దంత పరీక్షలు, ఈసీజీ వంటి అనేక రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అంతేకాకుండా వైద్యులు ఉచిత వైద్య సలహాలు, సూచనలు



ఇవ్వడమే కాకుండా ఉచిత మందులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి కూడా భారీగా స్పందన లభించింది. అనేకమంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమయ్యారు.
ఈ కార్యక్రమం చర్చి గత 25 సంవత్సరాలుగా సమాజానికి అందిస్తున్న సేవలను, నిబద్ధతను తెలియజేస్తుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చర్చి కమిటీ సభ్యులు తెలిపారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సమాజానికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని పేర్కొంది. ఈ కార్యక్రమం ద్వార సమాజంలో సమిష్టి స్ఫూర్తిని, ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహనను పెంపొందించేందుకు దోహదపడిందన్నారు.

## దేవగుడి సినిమా ఫస్ట్ లుక్ ప్రమోషన్

**కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు**




**హైదరాబాద్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఆదివారం రోజు సాయంత్రం నగరంలోనే ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన పుష్యమి గ్రూప్స్ సమస్తవారు నిర్మించిన దేవగుడి సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఫస్ట్ లుక్ కార్యక్రమానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గారితో పాటు సినీ నిర్మాతలతో కలిసి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సినిమా ఘన విజయం సాధించి నిర్మాతలకు మంచి లాభాలు రావాలని ఆకాంక్షించారు...

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**బద్వేల్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డు ఎన్హెచ్ - 67 తుడుమెల్ల వీరలక్ష్మి రెస్టారెంట్ నందు ఆదివారం దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బిజెపి బద్వేల్ పట్టణ కమిటీ శాఖ వారి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసే ఘనంగా జయంతి వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తిప్పలూరు సుబ్బారెడ్డి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేవైఎం కార్యనిర్వాహక మెంబెర్ కొలిశెట్టి పవన్ కుమార్, బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్,ఉపాధ్యక్షురాలు తుడుమెళ్ళ వీరలక్ష్మి,, ఉపాధ్యక్షుడు మద్దిశెట్టి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి ముఖం శ్రీనివాస్, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంక సుబ్బరాయుడు,బిజెపి సీనియర్ కార్యకర్త కుప్పాల నరసింహులు తోపాటు పలువురు పాల్గొని వారు మాట్లాడుతూ దేశం కోసం నిస్వార్థంగా సేవ చేసిన మహనీయుడు, మానవతావాది పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ అన్నారు, దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పురస్కరించుకొని వారి సేవలను కొనియాడుతూ నేటి యువత ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని వారు అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

**శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపూనగర్, గోపినగర్, ప్రశాంతి నగర్ కాలనీలలో స్థానిక వాసులతో కలిసి సీసీ రోడ్డు పనులను,పలు సమస్యలపై పాదయాత్ర చేసి పరిశీలించిన కార్పొరేటర్. అనంతరం బాపునగర్ లో పూర్తయిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. మిగిలిన అంతర్గత సిసి రోడ్లను స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా దసరా నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని దుర్గా దేవి ఆలయం వద్ద త్వరితగతిన మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు.సీసీ రోడ్డు వేసేటప్పుడు నాణ్యతగా క్యూరింగ్ చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ... డివిజన్ లోని కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తున్నామని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ముక్రమ్, నర్సింహా రెడ్డి, మల్లేష్, మహేష్, ప్రవీణ్, కృష్ణ, శ్రవణ్, సైదులు యాదవ్, ఇర్ఫాన్, ఆంజనేయులు, బిచ్చయ్య, ముంతాజ్ బేగం, అశోక్, శ్రీను, సాయి, శ్రీశైలం, కుమార్,సతీష్, రమేష్,అక్షయ్,ఖలీం, షైక్ రబ్బానీ,షైక్ ముహమ్మద్, నదీమ్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మన్సురాబాద్ ప్రజలకు అండగా యువ నేత జక్కిడి రఘువీరారెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లలోకి వరద నీరు చేరి మన్సురాబాద్ డివిజన్ లోని పలు కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని తెలుసుకున్న మనసురాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నేత జక్కిడి రఘువీరారెడ్డి ఆయా కాలనీలో పర్యటించి వారికి ధైర్యాన్ని నూరి పోశారు. ఇళ్లలోకి నీరు చేయడంతో పెద్దలతో పాటుగా పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, తాత్కాలికంగా వారిని మరో చోటికి పంపించారు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదలకు కొంత ఆర్థిక సాయం చేయడంతో పాటు, మరికొందరికి నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా జక్కిడి రఘువీరారెడ్డి మాట్లాడుతూ తనను మీ కుటుంబ సభ్యుడి గానే భావించాలని అర్ధరాత్రి అయిన ఆపద వస్తే తనను కలుసుకోవడానికి సంకోచించవద్దన్నారు. మీ అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకునేందుకే తాను ప్రజల్లోకి వస్తున్నానన్నారు. కొండంత భరోసా అందించిన జక్కిడి రఘువీరారెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిభకు ప్రతీకలుగా నిలవాలి విద్యార్థులు ఎస్ఐ ప్రణయ్

**షాద్ నగర్:** విద్యార్థులు చదువుతోపాటు ప్రతిభకు ప్రతీకలుగా నిలవాలని షాద్ నగర్ ఎస్ఐ ప్రణయ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని యూనిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లాస్థాయి కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ప్రణయ్ హాజరై విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కుంగ్ ఫు కరాటే ఆత్మరక్షణ తోపాటు శారీరక ధారుడ్యం, మానసిక ఎదుగుదలకు, సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నేటి ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మరక్షణ కోసం విద్యార్థినులకు కరాటే లాంటివి ఎంతగానో దోహదపడుతాయని వివరించారు. అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణతో క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ మాస్టర్, అహ్మద్ ఖాన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్

## బిజినెస్

# అమెరికాకు తిరిగి వచ్చేయండి

హెచ్-1బీ వీసా విషయంలో ట్రంప్ తాజా నిర్ణయంతో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. మైక్రోసాఫ్ట్ మెటా వంటి ప్రధాన ఐటీ సంస్థలు తమ ఉద్యోగులకు కీలక అడ్వైజరీ జారీ చేశాయి. %ఎ-1దీ% వీసాదారులందరూ కనీసం 14 రోజుల పాటూ అమెరికాను విడిచి వెళ్లొద్దని సూచించాయి. ప్రస్తుతం అమెరికా వెలుపల ఉన్న ఉద్యోగులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు రావాలని ఆదేశించాయి. అమెరికాలో తమ భవిష్యత్తు కోసం విదేశీ ఉద్యోగులు ఈ ఆదేశాలను పాటించాలని కోరాయి. ఈ మేరకు ఉద్యోగులకు ఆయా సంస్థలు అంతర్గత మెయిల్స్ పంపినట్లు తెలిసింది. హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు 24 గంటల్లోపు అంటే సెప్టెంబర్ 21 లోపు ఆలస్యం చేయకుండా అమెరికాకు తిరిగి వచ్చేయాలని మెటా, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఆదేశించాయి. అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ నిర్ణయంతో అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను




నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లింపులకు కంపెనీలు సిద్ధంగా లేనట్లయితే వర్క్ వీసాపై వెళ్లేవారు ఇంటి ముఖం పట్టాల్సిందే. దీని ప్రభావం భారతీయ వృత్తి నిపుణులు, నైపుణ్యం కలిగిన చైనా కార్మికులపై ఆధారపడే టెక్ రంగంపై అధికంగా ఉండనుంది. అదేవిధంగా అగ్రరాజ్యంలో మాస్టర్స్ ప్రోగ్రామ్ చేయాలను కునే భారతీయుల ఆశలు ఆవిరయ్యే ప్రమాదం ఉన్నది. అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు టెక్ కంపెనీలకు ట్రంప్ నిర్ణయం పెద్ద దెబ్బే అని చెప్పాలి. ఎందుకంటే.. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్-1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ రెండోస్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్-1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్-1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్-1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

## బంగారం ధర పెరిగినా.. డిమాండ్ తగ్గదు!



భారతీయులకు బంగారంపై మక్కువ కొంత ఎక్కువే. ఈ కారణంగానే పెళ్లిళ్లకు, పండుగలకు గోల్డ్ కొనేస్తూ ఉంటారు. దీంతో ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం వినియోగదారులలో ఒకటిగా అవతరించింది. భారతీయ కుటుంబాలు సుమారు 24,000 టన్నుల బంగారాన్ని కలిగి ఉన్నట్లు అంచనా. ఇది ప్రపంచ కేంద్ర బ్యాంకుల మొత్తం బంగారం నిల్వల కంటే ఎక్కువ. అయితే ప్రస్తుతం ధరలు భారీగా పెరిగాయి?. రాబోయి దసరా, దీపావళి సమయంలో పసిడి కొనుగోళ్లు ఎలా ఉండబోతున్నాయనే విషయాన్ని నిపుణులు అంచనా వేశారు. భారతదేశంలో పండుగ సీజన్ మొదలైంది. బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ప్రస్తుతం ఇండియన్ మార్కెట్లో ఒక గ్రామ్ 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 11,000 దాటింది. కాగా గత సంవత్సరం ఇదే సమయంలో.. బంగారం ధర రూ.7,500 మాత్రమే!. దీన్ని బట్టి చూస్తే 12 నెలల్లో పసిడి ధర ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. మనదేశంలో మొదటిసారి 10 గ్రాముల బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేసింది. ధర ఎంత పెరిగినా.. పండుగ సీజన్లో బంగారానికి డిమాండ్ పెరిగే సంకేతం ఉందని 'వరల్డ్ గోల్డ్ కౌన్సిల్' వెల్లడించింది. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రానున్నాయి. ఇది ప్రజల బడ్జెట్‌లో కొంత మిగులును మిగిల్చే అవకాశం ఉంది. ఈ మిగులు బడ్జెట్ బంగారం కొనుగోలుకు దారితీసే అవకాశం ఉంది. బంగారం ధరలకు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇందులో రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్-ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, భౌగోళిక రాజకీయాలు కొంత అస్తవ్యస్తంగా మారడం వల్ల.. ప్రపంచ దేశాల్లో భయం, అనిశ్చితి ఏర్పడింది. దీంతో కేంద్ర బ్యాంకులు మరింత బంగారం కొనుగోలు చేయడం ఆరంభించాయి. ట్రంప్ సుంకాలు ప్రకటించిన తరువాత బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారంపై ఇన్వెస్ట్ చేయడం మొదలుపెట్టారు. దీంతో గోల్డ్ కొనుగోలుచేసేవారి సంఖ్య కూడా పెరిగింది. ఓ వైపు శ్రావణమాసం.. మరోవైపు వస్తున్న పండుగ సీజన్. ఇవన్నీ కూడా బంగారం ధరలను మరింత పెంచేసాయి.

## 23 నుంచి ట్రూ కలర్స్ ఐపీఓ.. షేర్ల ధరలు ఎంతంటే..




**ముంబై:** డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్ల దిగుమతి, పంపిణీదారు ట్రూ కలర్స్ కంపెనీ ఐపీఓకి సిద్ధమైంది. మార్కెట్ నుంచి రూ.128 కోట్లు సమీకరించనుంది. ఇందుకు ధరల శ్రేణి రూ.181%-%191గా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మంగళవారం (సెప్టెంబర్ 23న) ప్రారంభమై... గురువారం ముగిస్తుంది. యాంకర్ ఇన్వె స్టర్లకు సెప్టెంబర్ 22నే బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. సమీకరించిన నిధుల్లో మూలధన అవసరాలకు రూ.48.90 కోట్లు, రుణ చెల్లింపులకు రూ.40.40 కోట్లు మిగిలిన ధనాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. జీవైఆర్ క్యాపిటల్ అడ్వైజర్స్ బుకింగ్ రన్నింగ్ మేనేజర్‌గా, బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నాయి. 2021 అక్టోబర్‌లో ఏర్పాటైన ట్రూ కలర్స్ సంస్థ కోనికా మినోల్టా, హెూప్‌టెక్, ఐటెన్, పెంగ్డా, స్కైజెట్ వంటి బ్రాండ్ల నుండి డిజిటల్ టెక్స్‌టైల్ ప్రింటర్లను దిగుమతి చేసుకొని పంపిణీ చేస్తోంది.

## ఎస్ఎస్ఈలో మరిన్ని ట్రస్ట్‌లకు చోటు




సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజీ(ఎస్ఎస్ఈ) ప్లాట్‌ఫామ్‌ను మరింత విస్తృతపరిచేందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా నిర్ణయించింది. దీనిలో భాగంగా ఎస్ఎస్ఈ ద్వారా నిధుల సమీకరణకు మరిన్ని చారిటబుల్ ట్రస్ట్‌లను అనుమతించనుంది. ఈ బాటలో లిస్టింగ్ పరిధిని పెంచుతూ సర్క్యులర్‌ను జారీ చేసింది. ఇందుకు లాభాపేక్షలేని సంస్థ(ఎన్‌పీవో)ల నిర్వచనాన్ని విస్తృతం చేసింది. దీంతో ఎస్ఎస్ఈ లిస్టింగ్ పరిధిలోకి మరిన్ని సంస్థలు చేరనున్నాయి. ఇందుకు అనుగుణంగా 1908 ఇండియన్ రిజిస్ట్రేషన్ చట్టం, సంబంధిత రాష్ట్ర సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం, 1956 కంపెనీల చట్టంలో భాగంగా సెక్షన్ 25కింద రిజిస్టరైన కంపెనీలను తాజా మార్గదర్శకాలలోకి చేర్చింది. అయితే ఈ సంస్థల జవాబుదారీతనాన్ని పెంచుతూ సంబంధిత నిబంధనలను సైతం ప్రకటించింది. ఎలాంటి సెక్యూరిటీలను లిస్ట్‌చేయని ఎన్‌పీవోలు ఏఐఆర్ నివేదికను సొంతంగా రూపొందించి దాఖలు చేయవలసి ఉంటుంది. తద్వారా ఎన్‌పీవో ప్రధాన కార్యకలాపాలతోపాటు ఏడాది పొడవునా చేపట్టిన ప్రోగ్రామ్‌లు, మధ్యవర్తిత్వాలు, ప్రాజెక్టులను వివరణలతో తెలియజేయవలసి ఉంటుంది. ఆయా సంస్థల ప్రాధాన్యతను గుర్తించేలా వీటిని రూపొందించవలసి ఉంటుంది.

## స్పోర్ట్స్

## పాక్‌తో పోరు.. ఆ ఇద్దరిపై వేటు!..

# భారత తుదిజట్టు ఇదే!

ఆసియా కప్ టీ20-2025 టోర్నమెంట్లో అసలైన పోటీ మొదలైంది. లీగ్ దశలో సత్తా చాటిన టీమిండియా, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ సూపర్-4కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టైటిల్ వేటలో భాగంగా బంగ్లా- లంక మధ్య శనివారం జరిగిన మ్యాచ్‌లో.. బంగ్లాదేశ్ సంచలన విజయం సాధించింది.

**బంగ్లా సంచలన విజయంతో**

ఆఖరి వరకు పట్టువదలకుండా పోరాడి.. శ్రీలంకను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి.. ముందంజ వేసింది. ఇక ఆదివారం (సెప్టెంబరు 21) నాటి మ్యాచ్‌లో భాగంగా చిరకాల ప్రత్యర్థులు భారత్- పాకిస్తాన్ తలపడనున్నాయి. దుబాయ్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో భారత తుదిజట్టులో కీలక మార్పు జరిగే అవకాశం ఉంది.

**బుమ్రా రీఎంట్రీ.. ఆ ఇద్దరిపై వేటు**

లీగ్ దశలో ఆఖరిగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకున్న ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడం లాంఛనమే. అదే విధంగా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా తిరిగి జట్టులోకి రానున్నాడు. ఈ క్రమంలో యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలపై వేటు పడే అవకాశాలు ఉన్నాయి.

**అక్షర్ దూరమైతే మాత్రం**

అయితే, ఒమన్‌తో మ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గాయపడిన విషయం తెలిసిందే. క్యాచ్ అందుకునే క్రమంలో కిందపడిన



అక్షర్ తల మైదానాన్ని బలంగా కొట్టుకోవడంతో.. అతడు గ్రౌండ్ వీడి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కూడా మళ్లీ ఫీల్డింగ్‌కు రాలేదు. ఈ నేపథ్యంలో పాక్‌తో మ్యాచ్‌కు అక్షర్ దూరమయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే అర్ష్‌దీప్ లేదంటే హర్షిత్‌లలో ఒకరు తమ స్థానాన్ని నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో టీమిండియా తరపున వంద వికెట్ల క్లబ్‌లో చేరిన అర్ష్ వైపు మేనేజ్‌మెంట్ మొగ్గుచూపుతుందా?.. లేదంటే హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ప్రియ శిష్యుడు హర్షిత్‌కు ఓటు వేస్తుందా? అన్నది చూడాల్సి ఉంది. ఈ స్వల్ప మార్పులు మినహా భారత్ పాత జట్టుతోనే పాక్‌తో బరిలో దిగే అవకాశం ఉంది.

**గ్రూప్-ఎ టాపర్‌గా టీమిండియా**

గ్రూప్-ఎలో భాగంగా యూఏఈ, పాకిస్తాన్, ఒమన్ జట్లపై హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమిండియా.. టాపర్‌గా సూపర్-4లో అడుగుపెట్టింది. ఇదే గ్రూపు నుంచి యూఏఈ, ఒమన్‌లపై విజయాలతో పాక్ కూడా సూపర్-4కు అర్హత సాధించింది. మరోవైపు.. గ్రూప్-బిలో అఫ్గనిస్తాన్, హాంకాంగ్‌లను ఎలిమినేట్ చేసి.. శ్రీలంక, బంగ్లాదేశ్ క్వాలిఫై అయ్యాయి.

**భారత తుదిజట్టు అంచనా:**

అభిషేక్ శర్మ (ఓపెనర్), శుబ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్-ఓపెనర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్-బ్యాటర్), తిలక్ వర్మ (బ్యాటర్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్ బ్యాటర్), శివం దూబే (ఆల్‌రౌండర్), హార్దిక్ పాండ్యా (ఆల్‌రౌండర్), అక్షర్ పటేల్ (ఆల్‌రౌండర్)/అర్ష్‌దీప్ సింగ్ (పేసర్), వరుణ్ చక్రవర్తి (స్పిన్నర్), కుల్దీప్ యాదవ్(స్పిన్నర్), జస్‌ప్రీత్ బుమ్రా (పేసర్)

## ఇంగ్లండ్‌పై హిట్.. ఆసియా కప్‌లో ఫ్లాప్.. గిల్ ఎందుకిలా..?



భారత టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. కెప్టెన్‌గా మొదటిదైన ఇంగ్లండ్ గడ్డపై సెంచరీల మోతతో అత్యధిక పరుగుల వీరుడిగా అవతరించిన గిల్.. ఆసియ దేశాల టోర్నీలో మాత్రం అలవోకగా వికెట్ ఇచ్చేస్తున్నాడు. అభిషేక్ శర్మకు జోడీగా ఇన్నింగ్స్ ఆరంభిస్తున్న అతడు మూడు మ్యాచుల్లో కలిపి 35 రన్స్ చేశాడంతే. టెక్నిక్ పరంగా తిరుగులేని గిల్ పొట్టి ఫార్మాట్‌కు తగ్గట్టు దూకుడుగా ఆడబోయి వెనుదిరుగుతున్నాడు. అభిషేక్ తరహాలో దంచికొట్టబోయిన గిల్.. బౌలర్ల వ్యూహంలో చిక్కుకొని డగౌట్ చేరుతున్నాడు. దాంతో.. సూపర్-4 లో ఆదవారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌లోనైనా ఈ డాషింగ్ బ్యాటర్ విలువైన ఇన్నింగ్స్ ఆడాలని కెప్టెన్ సూర్య, కోచ్ గంభీర్ ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యువకెరటం గిల్‌కు మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా అమూల్యమైన సలహా ఇచ్చాడు. 'ఆసియాకప్‌లో అంచనాలను అందుకుంటూ అభిషేక్ ఇరగదీస్తున్నాడు. అతడు 200 స్ట్రయిక్ రేటుతో ఆడుతూ జట్టుకు శుభారంభం ఇస్తున్నాడు. మెరుపు వేగంతో షాట్లు ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడిలో పడేస్తున్నాడు. కానీ, గిల్ మాత్రం అట్టర్ ఫ్లాఫ్ అవుతున్నాడు. ఎందుకుంటే.. అతడు అభిషేక్‌లా దూకుడుగా ఆడాలని చూస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో యూఏపై 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన వైస్ కెప్టెన్ .. పాక్‌పై స్వల్ప స్కోర్‌కే ఆయూబ్ ఓవర్లో ఔటయ్యాడు. లీగ్ దశ చివరి మ్యాచ్‌లో ఒమన్‌పై చెలరేగిపోతాడనుకుంటే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు గిల్. టీ20ల్లో సంజూ శాంసన్ బదులు ఓపెనర్ ఛాన్స్ కొట్టేసిన గిల్ అతడిలా ఆడే క్రమంలో విఫలమవుతున్నాడు. ఇదంతా దూకుడుగా ఆడాలనే తాపత్రయంతో వచ్చిన ఇబ్బంది. అలా కాకుండా గిల్ ఐపీఎల్‌లో ఎలాగైతే తనదైన స్టయిల్లో ఎక్కువ ఓవర్లు ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించేవాడో.. ఇకపై సూపర్ 4 మ్యాచుల్లోనూ అదే చేయాలి. అతడు కనీసం ఏడు నుంచి 10 ఓవర్లు నిలబడితే చాలు పరుగులు వాటంతటవే వస్తాయి. ఒకవేళ గాయంతో బాధపడుతున్న అక్షర్ పటేల్ పాక్‌పై ఆడకుంటే.. బ్యాటింగ్ బలం తగ్గుతుంది. అందుకే.. దాయాదిపై గిల్ ఎక్కువ ఓవర్లు ఆడాల్సి వస్తుంది' అని చోప్రా వెల్లడించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వీడ్కోలుతో ఇంగ్లండ్ పర్యటనకు సారథిగా ఎంపికైన గిల్.. తనలోని విధ్వంసక బ్యాటర్‌ను ప్రపంచానికి చూపించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో 75.40 సగటుతో నాలుగు సెంచరీలు బాదిన అతడు ఏకంగా 754 పరుగులు సాధించాడు. కానీ.. దుబాయ్‌లో టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో మాత్రం తేలిపోతున్నాడీ రన్ మెషీన్. దాంతో.. మిడిలార్డర్‌పై ఎక్కువ భారం పడుతోంది. అలాకాకుండా ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడినట్టు నిదానంగా మొదలెట్టి.. ఆఖర్లో సునామిలా చెలరేగాడంటే సూపర్ 4 దశలోనూ భారత జట్టుకు తిరుగులేనట్టే.

## రెండు స్వర్ణ పతకాలు.. తొలి భారత అథ్లెట్‌గా వేల్‌కుమార్



ఇంటర్నెట్ డెస్క్: నార్వే వేదికగా జరిగిన ప్రపంచ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ ఆనంద్‌కుమార్ వేల్‌కుమార్ చరిత్ర సృష్టించాడు. ఆదివారం నిర్వహించిన 42 కి.మీ మెన్స్ మారథాన్‌లో స్వర్ణం గెలిచాడు. అంతకుముందు 1000 మీటర్ల స్ప్రింట్‌లోనూ స్వర్ణం, 500 మీటర్ల స్ప్రింట్‌లో కాంస్య నెగ్గాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో రెండు సార్లు విజేతగా నిలిచిన తొలి భారతీయుడిగా రికార్డు నమోదు చేశాడు. అలాగే మూడు పతకాలు సాధించిన ఏకైక భారత అథ్లెట్.

చాలా కష్టమైనా సరే..

1000 మీటర్ల స్ప్రింట్‌తో పోలిస్తే 42 కి.మీ మారథాన్ చాలా కష్టమైంది. అద్భుతమైన నైపుణ్యాలు ఉంటే కానీ ఇందులో విజయం సాధించలేరు. సుదీర్ఘంగా సాగే రేసును వ్యూహాత్మకంగా పూర్తి చేయాలి. వేల్‌కుమార్ తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాడు.




## ఓటీటీలోకి ఫహాద్ ఫాజిల్ కొత్త మూవీ..

మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన రొమాంటిక్ కామెడీ మూవీ 'ఓడుం కుతిర చాదుం కుతిర' ఈ సినిమాలో కొత్త లోకతో సూపర్ హిట్ అందుకున్న ల్యాణి ప్రియదర్శన్ రేవతి పిళ్లై కథానాయికలుగా నటించారు. ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి హిట్ అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాను ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ నెల 26 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది.



# మరోసారి రిస్క్ చేస్తున్న రాజశేఖర్..

## వర్కౌట్ అయ్యేనా?

హీరో రాజశేఖర్ వెండితెరపై కనిపించి చాలా రోజులైంది. ఆయన హీరోగా నటించిన చివరి చిత్రం 'శేఖర్'. 2022లో ఈ మూవీ రిలీజైంది. ఆ తర్వాత ఆయన హీరోగా నటించిన చిత్రాలేవి ప్రేక్షకుల ముందుకు రాలేదు కానీ నితిన్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'(2023)లో క్యామియో రోల్ ప్లే చేసి ఆకట్టుకున్నాడు. చాలా కాలం తర్వాత రాజశేఖర్ మళ్లీ ఓ సినిమా చేయబోతున్నాడట. అది కూడా రీమేక్. తమిళ్‌లో పెద్ద హిట్ అయిన 'లబ్బర్ పందు' సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారట రాజశేఖర్. హరీష్ కళ్యాణ్- దినేష్ ప్రధాన పాత్రల్లో నటించిన 'లబ్బర్ పందు' సినిమాను తమిళరాసన్ పంచముత్తు దర్శకత్వం వహించారు. గల్లీ క్రికెట్ బ్యాక్?డ్రాప్?తో వచ్చిన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారట. ఒరిజినల్‌లో దినేష్ చేసిన పాత్రను తెలుగులో రాజశేఖర్ చేస్తున్నారట. విశ్వదేవ్ రాచకొండ మాతృకలో అర్జున్ కళ్యాణ్ చేసిన పాత్రను చేస్తున్నాడట. రాజశేఖర్ తనయురాలే ఇందులో హీరోయిన్‌గా కనిపించనుందట. ఓటీటీ వాడకం పెరిగిన తర్వాత రీమేక్ చిత్రాలేవి వర్కౌట్ కావడం లేదు. ఒక భాషలో హిట్టయిన సినిమాను..ఓటీటీలో అన్ని ప్రాంతాల వారు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో రాజశేఖర్ రిస్క్ చేసి రీమేక్ చేస్తున్నాడు. ఒకప్పుడు ఆయన రీమేక్ చేసిన చిత్రాలన్నీ సూపర్ హిట్‌గా నిలిచాయి. కానీ ఇప్పుడు పరిస్థితుల మారాయి. ఆయన రీమేక్ చేసిన గడ్డం గ్యాంగ్, శేఖర్ చిత్రాలు సైతం బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. అయినా కూడా రాజశేఖర్ మళ్లీ రీమేక్‌నే నమ్ముకున్నాడు. మరి ఆయన రిస్క్ ఫలిస్తుందో లేదో చూడాలి.

## ఇండియన్ ఐకాన్‌కు దక్కిన గౌరవం.. మోహన్ లాల్‌కు ఎన్టీఆర్ విషెస్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్‌కు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. సినీ రంగంలో అందించే ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. నిజమైన ఇండియన్ సినిమా ఐకాన్‌కు దక్కిన గౌరవమని ట్వీట్ చేశారు. కాగా.. కేంద్ర ప్రభుత్వం 2023 ఏడాదికి గానూ సినీ పరిశ్రమలో అందించే అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా వచ్చిన జనతా గ్యారేజ్ చిత్రంలో మోహన్ లాల్ కీలక పాత్రలో కనిపించారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. 2016లో వచ్చిన ఈ సినిమాలో సమంత హీరోయిన్‌గా నటించింది. కాగా.. మోహన్ లాల్ మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ నటించారు.

## అట్లీకి బర్త్‌డే విషెస్ తెలిపిన అల్లు అర్జున్

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ప్రముఖ తమిళ దర్శకుడు అట్లీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 21న అట్లీ పుట్టినరోజు కావడంతో బన్నీ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు అట్లీ. ఈ సంవత్సరం నీకు గొప్పగా ఉండాలని కోరుకుంటున్నాను. నువ్వు మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మీరు సృష్టిస్తున్న సినిమాటిక్ మాయాజాలాన్ని అందరూ అనుభవించే వరకు వేచి ఉండలేను అంటూ అల్లు అర్జున్ రాసుకొచ్చాడు. అట్లీ గతంలో 'రాజా రాణి', 'తెరి', 'మెర్సల్', 'బిగిల్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో తమిళ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల షారుఖ్ ఖాన్ నటించిన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ప్రస్తుతం అట్లీ అల్లు అర్జున్‌తో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో దీపిక పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది.





# దీపికా పదుకొణె స్థానంలో స్టార్ హీరోయిన్.. రేసులో ఇద్దరు

'కల్కి 2898 ఏడీ' సినిమా నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొణెను తప్పించిన తర్వాత ఆ స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు అనే ప్రశ్న చాలామందిలో ఉంది. ఈ విషయంలో ఇప్పటికే పెద్ద ఎత్తున చర్చ కూడా జరుగుతుంది. ఈ ఏడాది చివరిలో సీక్వెల్ షూటింగ్ ఉంటుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పుడు సడెన్‌గా దీపికను తప్పించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. కల్కిలో దీపికా పదుకొణె పర్‌ఫార్మెన్స్ చాలా బాగుందని, తన క్యారెక్టర్‌లో ఆమె లీనమై నటించారని టాక్ ఉంది. ఇప్పుడు ఆ స్థానాన్ని రీప్లేస్ చేసే ఏకైక హీరోయిన్ అనుష్క మాత్రమేనని సోషల్‌మీడియాలో చాలామంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. దీపిక పదుకొణెను రీప్లేస్ చేసే హీరోయిన్ కోసం కల్కి యూనిట్ ఇప్పటికే వేట మొదలు పెట్టింది. ఈ క్రమంలో సోషల్‌మీడియాలో ఇద్దరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభాస్-అనుష్క కలిసి మరోసారి సినిమా చేస్తే చూడాలని అభిమానులతో పాటు నెటిజన్లు కూడా కోరుతున్నారు. బాహుబలి తర్వాత మళ్లీ వీరిద్దరూ కలిసి ఎక్కడా కూడా కనిపించలేదు. అందువల్ల దీపిక స్థానాన్ని అనుష్కతో భర్తీ చేస్తే సినిమాకు మరింత జోష్ రావడం ఖాయం అంటున్నారు.బాహుబలిలో గర్భవతిగా అనుష్క కనిపించిన విషయం తెలిసిందే. కల్కిలో కూడా దీపిక గర్భవతిగానే కనిపిస్తుంది. దీంతో ఎక్కువ మంది ఇదే కంటిన్యూటీని కోరుకుంటున్నారు. 'కొత్త లోక' సినిమాతో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న 'కళ్యాణి ప్రియదర్శన్'ను కల్కి కోసం ఎంపిక చేసినా బాగుంటుందని కొందరు చెబుతున్నారు. కొత్త లోక సినిమాలో ఆమె సూపర్ యోధగా నటించి అభిమానులను మెప్పించిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో నయనతార, అలియా భట్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ విషయంలో చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ త్వరలో అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది.



# రామ్ చరణ్ సరసన కృతి సనన్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వంలో పెద్ది సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా వస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ భారీ అంచనాలు క్రియేట్ చేసింది. ఇందులో చరణ్ ఊరమాస్ అవతారంలో కనిపించనున్నాడు. అలాగే పక్కా మాస్ యాక్షన్ హీరోగా చాలా కాలానికి థియేటర్లలో విధ్వంసం సృష్టించేందుకు రెడీ అయ్యారు చరణ్. దీంతో ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు. ఈ సినిమాతోపాటు చరణ్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో చరణ్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ చేయనున్నారు. వీరిద్దరి కాంబోలో ఇదివరకు వచ్చిన రంగస్థలం సినిమా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వీరిద్దరి కాంబో మరోసారి రిపీట్ కావడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. పాన్ ఇండియా లెవల్లో ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. దీంతో ఇప్పుడు హీరోయిన్ ఎవరనే విషయంపై నెట్టింట చర్చ నడుస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ఫిల్మ్ వర్గాల్లో ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తుంది. ఈ సినిమాలో చరణ్ జోడిగా బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ ను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. గతంలో సుకుమార్, మహేష్ బాబు కాంబోలో వచ్చిన నేనొక్కడినే సినిమాతో కథానాయికగా పరిచయమైంది కృతి. ఆ తర్వాత దోచేయ్, ఆదిపురుష్ వంటి చిత్రాల్లో నటించింది. ఈ ముద్దుగుమ్మ నటించిన ఈ మూడు సినిమాలు అంతగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత పూర్తిగా బాలీవుడ్ కు మకాం మార్చిన కృతి.. ఇప్పుడు చాలా కాలం తర్వాత రామ్ చరణ్ సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇవ్వబోతుంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com